వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 19 అక్టోబర్ 2022

## వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలి

**-జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**



రాయచోటి.అక్టోబర్ 18 ప్రభాతవార్త

రాయచోటి పట్టణం నడిబొడ్డున ఉన్న శ్రీ వీరభద్ర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో పురాతన కాలం నుంచి రాయచోటి పట్టణంలో శ్రీ వీరభద్రస్వామి దేవస్థానం ఉందన్నారు. ఈ దేవస్థానం అభివృద్ధికి పట్టణ ప్రజలు పూర్తి సహాయ సహకారాలు అందించి మరింత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గత 200 సంవత్సరాల క్రితం వీరభద్ర స్వామి వెనక వైపున ఉన్న స్థలంలో స్వామి వారి రథాన్ని అక్కడ ఉంచే వారన్నారు. ప్రస్తుతం ఈ స్థలం దురాక్రమణకు గురైందని ఈ స్థలాన్ని తిరిగి దేవస్థాన కార్యక్రమాలకు ఉపయోగించే విధంగా అక్కడి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, మున్సిపల్ కమీషనర్ రాంబాబు, తహశీల్దార్ రవిశంకర్‌రెడ్డి, అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ శ్రీలక్ష్మి, వీరభద్రస్వామి దేవస్థానం ఈవో రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకపల్లెలో ఇరువర్గాల మధ్య ఘర్షణ



రాజంపేట అర్బన్, అక్టోబరు 18 ప్రభాతవార్త

మండలంలోని ఇసుకపల్లెలో ఓ స్థలం వివాదం మంగళవారం ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. ఘర్షణలో ఐదు మందికి గాయా లయ్యాయి. గ్రామంలో ఓ స్థలంలో మందిరం నిర్మాణానికి సంబంధించి గత కొన్ని రోజులుగా ఘర్షణ వాతావరణం చోటు చేసుకొంది. వైకాపా, టిడిపి వర్గాలకు ఈ వ్యవహారం ఆధిపత్యపోరుగా మారింది. ఇరుపక్షాలు ప్రతిష్టకు పోవడంతో గ్రామంలో ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇటీవలే ఇరువర్గాల మధ్య రెవెన్యూ, పోలీస్ చర్చలు జరిపి ఓ ఒప్పందానికి కుదుర్చారు. అందులో ఓ వర్గం తమ అనుభవంలో ఉన్న స్థలంలో కోర్టుకు వెళ్లి ఉంది. ఆ వర్గానికి అనుకూలంగా కోర్టు స్టే ఉత్తర్వులు ఇచ్చిం ది. దీంతో పనులు నిలిపివేయాలని కోరింది. అయితే అవతలి వర్గం పను లు చేపట్టడంతో ఘర్షణ జరిగింది. ఇరువర్గాలు పరస్పరం దాడులు చేసుకొన్నారు. మన్నూరు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జగన్ రెడ్డి దుష్టపాలనకు త్వరలోనే చమరగీతం

**- ఏపీలో అంబేద్కర్ రాజ్యాంగం అమలు కాలేదు - ప్యాలెస్ రెడ్డికి తెదేపా నాయకులను చూస్తే భయం**

**- అందుకే అక్రమ కేసులు బనాయిస్తున్నారు - ఇటువంటి కేసులకు బెదరం..**

**- కడప కేంద్ర కారాగారంలో ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించిన నారా లోకేష్**





కడప క్రైం, అక్టోబరు 18, ప్రభాతవార్త:

జగన్ రెడ్డి పాలనలో రాజారెడ్డి రాజ్యాంగం అమలవుతోందని, అంబేద్కర్ రాజ్యాంగాన్ని పక్కన పెట్టారని తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ యువ నాయకుడు నారా లోకేష్ ధ్వజమెత్తారు. అక్రమ కేసులతో కడప కేంద్ర కారాగారంలో ఉన్న ప్రొద్దుటూరు తెదేపా ఇన్‌ఛార్జి జి.వి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని మంగళవారం నారా లోకేష్ పరామర్శించారు. హైదరాబాదు నుంచి ప్రత్యేక విమానంలో కడప ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆయనకు తెదేపా నాయకులు కడప పొలిట్ బ్యూరో సభ్యులు, జిల్లా ఇన్‌ఛార్జి ఆర్.శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మల్లెల లింగారెడ్డి, కమలాపురం ఇన్‌ఛార్జి పుత్తా నరసింహా రెడ్డి, మైదుకూరు పుట్టా సుధాకర్ యాదవ్, మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి, కడప మైనార్టీ నాయకులు అమీర్‌బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, కార్యకర్తలు, అభిమానులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి రోడ్డు మార్గం ద్వారా కడప కేంద్ర కారాగారానికి చేరుకున్న లోకేష్ సుమారు గంట పాటు ప్రవీణ్‌కుమార్‌రెడ్డి మిలాకత్ నిర్వహించారు. నారా లోకేష్ కడపకు రానున్న నేపథ్యంలో జిల్లా పోలీసులు ప్రత్యేక ఆంక్షలు విధించి అడుగడుగునా బందోబస్తు నిర్వహించారు. జైల్లో ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని కలిసే సమయంలో 5 మందిని మాత్రమే లోకేష్‌తో పాటు అనుమతించారు. ఈ సందర్భంగా అక్రమ అరెస్టు నుద్దేశించి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో దుష్టపరిపాలన కొనసాగుతోందని అవినీతి ఆరోపణలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన రాష్ట్ర సీఎం జగన్ తెదేపా నాయకులు, కార్యకర్తలపై ఇప్పటికే ఎన్నో కేసులు పెట్టారన్నారు. 60 మంది ముఖ్య నాయకులు, 5వేల మంది కార్యకర్తలు, 70 మంది కార్యకర్తలను, నాయకులను హత్య చేశారన్నారు. అంతే కాకుండా సీనియర్ నాయకులు ఎనమల రామకృష్ణుడు, నిమ్మకాయల చిన్నరాజప్ప కాకినాడలో ఓ వివాహానికి వెళ్తే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ నిలదీస్తున్నారని రాష్ట్ర నాయకుడు అచ్చెంన్నాయుడు అక్రమ కేసులు పెట్టి వేధించారన్నారు. అంతేకాకుండా అయ్యన్న మాట్లాడితే కేసు, నిలబడినా కేసు పెడుతున్నారని, చింతమనేని కారు ఎక్కినా, దిగినా కేసులు పెట్టి వేధిస్తున్నారన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో నాగమ్మ అనే దళిత మహిళను చంపేస్తే ఆమె కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లిన తెదేపా నాయకులు ఎంఎస్.రాజుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. వివేకా కుమార్తెకు న్యాయం చేయాలని కోరినందుకు బీటెక్ రవిపై పెట్టిన కేసులకు లెక్కే లేదన్నారు. ప్రొద్దుటూరులో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి చేసిన పాపమేమిటో సీఎం జగన్ తెలపాలని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పోలీసులు బాధితుడు ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని అరెస్టు చేశారని, ఏపీలో నడుస్తోంది రివర్స్ పోలీసింగ్ అని పేర్కొన్నారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తెదేపా నాయకులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలన్నారు. ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి కాదని, ఆయన పేరు బెట్టింగ్ రెడ్డి అని నియోజకవర్గంలో భారీగా ఇసుక దోపిడీ చేస్తూ దందాలకు పాల్పడుతున్నారన్నారు. 2ఏళ్ల కిందట ప్రొద్దుటూరులో టీడీపీ నేత నందం సుబ్బయ్య హత్య కేసులో ఎమ్మెల్యే, ఆయన బావమరిదిపై ఫిర్యాదు చేస్తే ఇంత వరకు కేసు నమోదు చేయలేదన్నారు. సొంత నియోజకవర్గంలో వైకాపా నేతలు పెట్టే కేసులకు భయం మా బయోడేటాలో లేదని ఎన్ని కేసులు పెట్టుకుంటావో పెట్టుకోవాలని సీఎంకు ఈ సందర్భంగా సవాల్ విసిరారు. రాష్ట్రంలో ఎక్కడా స్వేచ్ఛ లేదన్నారు. జనసేన నేతకు, కార్యకర్తలకు జరుగుతున్న ఇబ్బందులను వివరించారు. పులివెందులకు నీళ్లు ఇచ్చింది తెదేపా అని జగన్‌రెడ్డి కాదని ముఖ్యమంత్రి మూడున్న సంవత్సర కాలంలో సొంత జిల్లాకు చేసింది చెప్పాలన్నారు. సొంత బాబాయ్‌ని దారుణంగా హత్య చేశారని జగన్‌రెడ్డి చెల్లెలు సునీతారెడ్డి ఒంటరిగా పోరాడుతున్నారన్నారు. అప్రూవర్‌గా మారిన దస్తగిరిరెడ్డిని ప్రాణ హాని ఉందని పోలీసులు పట్టించుకోవడం లేదని రాష్ట్రంలో పోలీసులు ప్లీనల్ కోడ్‌కు బదులు జగన్ కోడ్ అమలు చేస్తున్నారన్నారన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, దాడులు చేసినా తగ్గేదేలేదని వైకాపా దాడులను ఎదుర్కొంటామని ఆయన హెచ్చరించారు. అనంతరం రోడ్డు మార్గంలో ప్రొద్దుటూరుకు వెళ్లి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి భార్య, కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ప్రొద్దుటూరు నుంచి కడప విమానాశ్రయం చేరుకొని ప్రత్యేక విమానంలో విజయవాడకు బయలుదేరారు.

## పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయాలి

**-ఎంఐజి లేవుట్‌లో వాటర్ సప్లై, డ్రైజేజి, రోడ్డు పనులును త్వరగా పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్**



రాయచోటి.అక్టోబర్ 18 ప్రభాతవార్త

రాయచోటి పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు నిర్దేశించిన గడవు లోపల పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ మీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రాయచోటి పట్టణంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు పురోగతిపై సంబందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడా వి సి సూర్య సాయి ప్రవీణ్ చంద్, ఛైర్మన్ శ్రీలక్ష్మి, ఆర్‌డివో రంగస్వామి, మున్సిపల్ కమీషనర్ రాంబాబు, పబ్లిక్ హెల్త్ డి ఈ సతీష్, మున్సిపల్ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా సుందరీకరణలో భాగంగా రాయచోటి పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా కడప రింగ్ రోడ్డు సర్కిల్ నుంచి చిత్తూరు రింగ్ రోడ్డు సర్కిల్ వరకు దాదాపు 6.2 కిలోమీటర్‌ల సెంట్రల్ మీడియం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతంమ సెట్రల్ మీడియం పనులు కడప రింగ్ రోడ్డు సర్కిల్ నుంచి మాసాపేట వరకు 1.2 కిలోమీటర్‌ల వరకు పూర్తయిందని పూర్తయిన వరకు గ్రీనరీ పనులు త్వరితగతిన చేపట్టాలన్నారు. తిరుపతి నాయుడు కాలనీలో జరుగుతున్న పార్క్ నిర్మాణ పనులు మీద ప్రత్యేక దృష్టి పెట్టి పనులలో వేగం పెంచి త్వరగా పూర్తి చేయాలన్నారు. పట్టణంలో జరుగుతున్న ఎస్‌టిపి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. తిరుపతి నాయుడు కాలనీలో పార్క్ నిర్మాణ పనులు డిజైన్ ప్రకారం పెండింగ్ లేకుండా వెంటనే పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు తెలిపారు. మధ్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్మిస్తున్న ఎంఐజి లేఅవుట్ పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దిగువ అబ్బవరం దగ్గర నిర్మిస్తున్న ఎంఐజి లేఅవుట్‌కు సంబందించి అండర్ గ్రౌండ్ డ్రైనేజి, పైప్ లైన్, రోడ్డు నిర్మాణం వంటి పనులు వేగవంతం చేయాలన్నారు. ఎంఐజి లేఅవుట్ లకు అప్రోచ్ రోడ్లు త్వరగా పూర్తి చేయాలని అలాగే వాటర్ సప్లై పనులు, రింగ్ రోడ్డు నుంచి దిగువ అబ్బవరం లేఅవుట్‌కు వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. చెన్నముక్కపల్లె చెరువు దగ్గర వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరితగతిన పూరి తచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. అదే విధంగా పట్టణంలోని సాయిబాబా గుడి దగ్గర పార్కు నిర్మాణ పనులు త్వరగా ప్రారంభించాలని సంబందిత కాంట్రాక్టర్‌కు సూచించారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారుల అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులపై ప్రత్యేక శ్రద్ద పెట్టి పూర్తి చేయాలన్నారు. అన్నమయ్య జిల్లా అభివృద్ధికి మున్సిపల్ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, సమన్వయంతో పని చేసి నిర్దేశించిన గడువు లోపల పనులన్నీ పూర్తి చేసి మున్సిపాలిటీని సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. పనులు నిర్వహణలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని అధికారులను హెచ్చరించారు.

## ప్రజల సుఖ సంతోషాలే ధ్యేయంగా జగనన్న పాలన : ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి



గాలివీడు.అక్టోబర్ 18 ప్రభాతవార్త

సంక్షేమ పథకాలుతోనే పేదల అభివృద్ధి జరుగుతుందని వైఎస్ఆర్‌సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గాలివీడు మండలంలోని గాలివీడు 2 సచివాలయం పరిధిలో పక్కీరా రెడ్డి గారిపల్లె, చక్కావాండ్లపల్లె, చాపల కాలనీ, గాలవీడు మెయిన్ రోడ్డు, నమాజ్‌కట్ట, గుర్రాల మిట్టలలో సింగిల్ విండో అధ్యక్షుడు వేదమూర్తిరెడ్డి, ఎంపిపి జల్లా సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపిపి మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, మైనార్టీనాయకులు ఖాదర్‌మొహిద్దీన్, సర్పంచ్ లక్ష్మీదేవిలతో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రతి ఇంటి గడపకు ఆయన వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలపై ఆరాదీశారు. సంక్షేమపథకాలు అందడం లేదని దృష్టికి తీసుకువచ్చిన వారి ఎదుటే అధికారులు ద్వారా పరిష్కార మార్గాన్ని చూపిస్తున్నారు. సుమారుగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు లబ్ది అందడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి మాజీ ఉపాధ్యక్షుడు నాగభూషన్, మైనార్టీ నాయకులు నిజామొద్దీన్, ఎంపిటిసి సరస్వతి, మాజీ ఎంపిటిసి సగినాల రెడ్డి, సుబ్బారెడ్డి, పరశురామ్, నరసారెడ్డి, గంగాధర్ నాయుడు, నాగ భూషణ్ నాయుడు, నజీరుల్లా ఖాన్ పాల్గొన్నారు.

## నారా లోకేష్ ప్రసంగం జిల్లా ప్రజలను అవమానించే విధంగా ఉంది..

**ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు**



కడప కార్పొరేషన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

టీడీపీ జాతీయ నాయకులు నారా లోకేష్ వ్యాఖ్యలు కడప జిల్లా ప్రజలన అవమానించే విధంగా ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా అన్నారు. ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు 40 సంవత్సరాల ఇండస్ట్రీ అని గొప్పలు చెప్పుకుంటున్నారని, రాష్ట్రానికి చేసింది ఏమీ లేదన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని కూడా అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. మంగళవారం కడప నగరంలోని తన క్యాంప్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎం జగన్ 26 జిల్లాలు అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. టీడీపీ మాత్రం 28 గ్రామాలకే పరిమితం చేయాలనుకుంటోందని ఎద్దేవా చేశారు. 125 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీని సీఎం జగన్‌రెడ్డి ఏపీలో కాంగ్రెస్ పార్టీని రూపు లేకుండా చేశారు. చంద్రబాబు హయాంలో టీడీపీ నాయకులు దోచుకొని దాచుకున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సమస్య రాకుండా ఉండేందుకు అల్లరిమూకలను అరికట్టేందుకు సభలను అనుమతించడం లేదన్నారు. ఇటీవల విశాఖలో చేసిన అరాచకం అంతా ఇంతా కాదన్నారు. విపక్ష నేత చంద్రబాబునాయుడు డైరెక్షన్‌లో జనసేన అధినేత పవన్ కల్యాణ్ యాక్షన్ చేస్తున్నారని మండిపడ్డారు. గత టీడీపీ పాలనలో అవినీతి జరిగినా టీడీపీ నాయకులు దోచుకున్నా జనసేన అధినేత కళ్యాణ్ ఏ ఒక్క రోజూ విమర్శించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో రాయలసీమ ప్రాంత వాసులు రాజధాని కోల్పోయారని గుర్తు చేశారు. సీఎం జగన్‌ను విమర్శించడం అవగాహన లేని తనమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, నాయకులు సుభాన్ బాషా, సుబ్బారెడ్డి, కార్పొరేటర్ షఫీ, కిరణ్, జాఫ్రుల్లా ఖాన్, రహీం పాల్గొన్నారు.

## 10 శ్రీగంధం మొక్కలతో పాటు ముగ్గురు నిందితులు అరెస్ట్

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని బాలుపల్లె అటవీ సమీపంలో ఉన్న ముగ్గురు నిందితులు శ్రీగంధం తరలించే ప్రయత్నంలో వారిని అరెస్ట్ చేసినట్లు డిప్యూటి రేంజర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో శ్రీగంధం మొక్కలను నరికి తరలించే ప్రయత్నంలో రాజంపేట డిఎఫ్ఓ ఆదేశానుసారం ఎట్టకేలకు నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి వారివద్ద నుండి శ్రీగంధం మొక్కలను స్వాదీనపరుచుకొని కేసు నమోదు చేసి కోర్టుకు తరలించనున్నట్లు బాలుపల్లె అటవీశాఖ అధికారి రఘునాథ్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా అటవీ సమీప ప్రాంతాల్లో అక్రమ రవాణాపై కఠినచర్యలు చేపట్టి అక్రమార్కులకు జైలుశిక్ష వేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలుపల్లె అటవీశాఖకు చెందిన రమేష్, జనార్ధన్, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో పేదలకు సంక్షేమ ఫలాలు

**ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు**



కడప ఏడురోడ్లు, అక్టోబరు 18, ప్రభాతవార్త:

రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో 50 రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందించడంతో పాటు అభివృద్ధిని కూడా చేయడం జరుగుతోందని దేశంలో తిరుగులేని ప్రభుత్వం మన రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా, నగర మేయర్ కె.సురేష్‌బాబులు సంయుక్తంగా అన్నారు. నగరంలోని 33వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్ గౌస్ జాబీన్ ఇన్‌ఛార్జి షేక్ గౌస్‌బాషా ఆధ్వర్యంలో బళ్లారి రోడ్డులోని మట్టి పెద్దపులి తదితర పలు ప్రాంతాల్లో పర్యటన 50వ రోజున గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ అర్ధ శతదినోత్సవం రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి సచివాలయ పరిధిలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాల మంజూరు బుక్‌లెట్‌ను అందించి పథకాలపై వివరించి చిన్న చిన్న లోటుపాట్ల వల్ల రాకున్న వారికి వచ్చే విధంగా సంబంధిత అధికారులతో మాట్లాడడం, ప్రజలు ఎంతో ఆనందంతో చిరునవ్వుతో తమను ఆహ్వానించడం, తమను గౌరవించడం తమకు ఎంతో చెప్పలేని, అవధులు లేని ఆందం కలుగుతోందని ప్రజల్లో ఇంతటి ప్రేమాభిమానాలు, గౌరవం అందించిన రాష్ట్ర సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతాభివనాలు తెలుపుతున్నామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా ఎవరికైనా అర్హులు అయి ఉండి పథకాలు అందకుంటే సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే పథకాలు అందుతాయన్నారు. సీఎం ప్రవేశపెట్టిన నవరత్నాలలో భాగంగా అన్ని సంక్షేమ పథకాల ద్వారా ప్రజలు ఎంతో లబ్ది పొందారని వివరించారు. 2 50 రోజుల పాటు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు వైఎస్ఆర్‌సీపీ సీనియర్ నాయకులు అఫ్జల్‌ఖాన్, డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి షేక్ గౌస్ జాబీన్, ఇన్‌ఛార్జి షేక్ గౌస్‌బాషాల ఆధ్వర్యంలో సంతోషకరంగా అంజాద్‌బాషా, మేయర్‌లు కేక్ కట్ చేసి డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, ఇతర నగర కార్పొరేటర్లు, వైఎస్ ఆర్‌సీపీ నాయకులు, నాయకురాళ్లు, సచివాలయ సిబ్బంది ఒకరినొకరు కేక్ తినిపించుకొని అభినందనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రితో పాటు 33వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి షేక్ గౌస్ జాబీన్, ఇన్‌ఛార్జి షేక్ గౌస్ బాషా, డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, వైఎస్ ఆర్‌సీపీ సీనియర్ నాయకులు, మాసీమ బాబు, నారపురెడ్డి సుబ్బారెడ్డి, అఫ్జల్‌ఖాన్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, డిప్యూటీ ఈఈ వేణుగోపాల్, వైకాపా నాయకులు కాల్‌టాక్స్ హాఫీజుల్లా, డా.సొహైల్ అహ్మద్, వైకాపా నగర మైనార్టీ అధ్యక్షులు షేక్ మహ్మద్ షఫీ, ఇతర వైకాపా నాయకులు, నాయకురాళ్లు, ఇతర కార్పొరేషన్ల ఛైర్మన్లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్స్‌ప్రెస్ హైవే భూసేకరణలో రైతులకు న్యాయమైన పరిహారం

**దళారులను నమ్మవద్దు - నేరుగా ఖాతాల్లోనే పరిహారం**

**జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా**



రాజంపేట సబ్‌కలెక్టర్ కార్యాలయ సభాభవన్‌లో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా

రాజంపేట అర్బన్, అక్టోబరు 18 ప్రభాతవార్త

కడప - రేణిగుంట ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణానికి జరుగుతున్న భూసేకరణలో బాధిత రైతులకు న్యాయమైన పరిహారం చెల్లిస్తామని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయ సభాభవన్‌లో హస్తవరం, కొత్తపల్లె, కూచివారిపల్లె, బ్రాహ్మణపల్లె, మిట్టమీదపల్లె, సుందువారిపల్లె గ్రామాల్లో రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులతో జెసి సమావేశమయ్యారు. అవార్డు ఎంక్వైరి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నష్టపరిహారం చెల్లించేందుకు పక్కాగా నిబంధనలు పాటిస్తామన్నారు. అందరికి ఒకే న్యాయం చేస్తామన్నారు. నష్టపరిహారం చెల్లింపులో ఎవరి మాటలు నమ్మవద్దని కోరారు. దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. న్యాయంగా రైతులకు రావాల్సిన పరిహారాన్ని నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తామని వెల్లడించారు. రాజంపేట మండలంలో 16.8 కిలోమీటర్ల ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం జరుగుతుందన్నారు. ఆర్‌డిఓ కోదండ రామిరెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణానికి సంబంధించి భూములు కోల్పోతున్న రైతులకు అన్నివిధాల న్యాయం చేస్తామన్నారు. భూముల్లో కట్టడాలు, బోర్లు, చెట్లకు నష్టపరిహారం చెల్లించేందుకు ఇప్పటికే ఆర్ అండ్‌బి, ఆర్‌డబ్ల్యుఎస్, హార్టికల్చర్ అధికారులు అంచనాలు సిద్ధం చేశారని తెలిపారు. బాధితుడు ఎవరైనా మరణించి ఉంటే వారసులు డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలిమెంబర్ సర్టిఫికెట్ తీసుకొని నష్టపరిహారం పొందాలన్నారు. నేరుగా రాజంపేట తహశిల్దారు లేదా తనను కలిసి ఎలాంటి అనుమానాలు ఉన్నా నివృత్తి చేసుకోవాలని కోరారు. పరిహారం వచ్చేందుకు ఏ ఒక్కరికి పైసా కూడ ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గతంలో లాగా పరిహారం సొమ్ము చెక్కులు, డిడి లాంటివి ఇచ్చేది ఉండదన్నారు. నేరుగా బాధితుల బ్యాంకు ఖాతాల్లోనే నిధులు జమ చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాజంపేట తహశిల్దారు ముద్దా సుబ్రమణ్యంరెడ్డి, మండల సర్వేయర్ వెంకటసుబ్బయ్య, ఆర్ఐ సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

## బాణసంచా గోడౌన్లలో భద్రత నిబంధనలు పాటించాలి

**ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి**



కడప, అక్టోబర్ 18 ప్రభాతవార్త :

బాణసంచా గోడౌన్ల నిర్వాహకులు ఫైర్, భద్రతా నిబంధనలు(సేఫ్టీ మెజర్స్) ఖచ్చితంగా పాటించాలని కడప డివిజనల్ రెవెన్యూ అధికారి పి.ధర్మచంద్రారెడ్డి ఆదేశించారు. మంగళవారం సీకే దిన్నె మండల పరిధిలో రిమ్స్ బైపాస్ రోడ్డులోని.. హరిహర, కడప క్రాకర్స్ టపాసుల గోడౌన్లను కడప ఆర్డీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్లలో ప్రభుత్వ నిబంధనల మేరకు అన్ని భద్రతా చర్యలను పాటిస్తున్నారా లేదా.. పరిశీలించారు. దీపావళి పండుగ సందర్భంగా.. బాణసంచా విక్రయ స్టాళ్ల నిర్వహణ అనుమతుల మంజూరు, నిబంధనల పాటింపు.. తదితర అంశాలపై సమన్వయ శాఖల అధికారులు, విక్రయదారుల సంఘ సభ్యులతో ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ సందర్భంగా అధికంగా బాణసంచా నిల్వలు ఉండటం వల్ల ఎలాంటి చిన్నపాటి నిర్లక్ష్యం వహించినా.. భారీ స్థాయిలో ఆస్తి నష్టం, ప్రాణనష్టం కూడా జరిగే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. గోడౌన్ల పరిసరాల్లో అగ్ని ప్రమాద నివారణ చర్యలు తప్పనిసరిగా పాటించాలన్నారు. గోడౌన్ల నిర్వహణ, అమ్మకపు పన్ను వసూళ్లు, జీఎస్టి, తదితర అంశాలపై ఆయా శాఖల ద్వారా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంట తహసీల్దార్ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి



అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్

పులివెందుల రూరల్, అక్టోబరు 18, ప్రభాతవార్త :

పులివెందులలో జరుగుతున్న అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టరు విజయ్‌రామరాజు సూచించారు. పులివెందులలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో మంగళవారం పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, ఆర్డీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంబంధిత అధికారులతో కలెక్టరు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పులివెందులను మోడల్‌టౌన్‌గా తీర్చిదిద్దేందుకు రూ.650కోట్లతో చేస్తున్న అభివృద్ధి పనులు మరింత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించినా చర్యలు తప్పవన్నారు. పనుల్లో ఎక్కడా రాజీధోరణి ప్రదర్శించకుండా నాణ్యతే ప్రామాణికంగా పనులు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**20వ తారీఖున నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం**

**రూ.2.15 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం**

**కోటి రూపాయలతో చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి**

**రూ.80 లక్షలతో అర్బన్ హెల్త్ సెంటర్**

వార్త IV వ పేజీలో

## మూడు రాజధానులకు మద్దతుగా ర్యాలీ



పీలేరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్య మంత్రి లక్ష్యమంటూ మంగళవారం పీలేరు వైసిపి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మూడు రాజ ధానులకు మద్దతుగా జరిగిన ఈ ర్యాలీలో పీలేరు, రాయచోటి, తంబళ్ళపల్లె, మదనపల్లె ఎమ్మెల్యేలు చింతల రామ చంద్రా రెడ్డి, పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి, నవాజ్ బాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీ అనంతరం క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయలసీమ ప్రజలు ప్యాక్షనిస్టులు, గూండాలు, రౌడీలు అని దొంగలుగా సినిమాల్లో ఎల్లో మీడియా చూపించి మాట్లాడడం దారుణమన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు ఓ వైపు,వీళ్ళు మాత్రం మరోవైపుగా ఉంటు న్నారని దుయ్యబట్టారు. అమరావతి ఉత్తరాంధ్ర రాయలసీమల సమగ్ర అభివృద్ధి లక్ష్యమన్నారు. 1956లోనే కర్నూల్ రాజధానిని వదులుకున్నారని ఇప్పుడు న్యాయ రాజదానిని ఒదులుకోలేమన్నారు. విశాఖపట్టణం, కర్నూల్‌లో రాజధానుల ఏర్పాటుకు పెద్దఖర్చు రాదని, రాజధాని నిర్మాణానికి ఎక్కువ ఖర్చుయ్యేది అమరావతిలోనే అన్నారు. ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఎకరా భూమి కృష్ణ జలాలతో తడవాలని ఆయన ఆకాక్షించారు. ఎంపి మిథున్‌రెడ్డి సారధ్యంలో పార్లమెంటు నియోజక వర్గం అభివృద్ధి చెందు తోందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్రమైనార్టీ కమీషన్ ఛైర్మెన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్‌కాన్, చిత్తూరు, కడప జిల్లా జడ్పీ ఛైర్మెన్‌లు శ్రీనివాసులు, ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి, ఏపి ఎండిసి డైరెక్టర్ శ్రీహరీష్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ నాయకులు అబ్దుల్‌కలీం, రాష్ట్ర మార్కెట్‌యాడ్ మాజీ ఛైర్మెన్ నల్లారి తిమ్మారెడ్డి, సర్పంచ్‌ల జిల్లా అధ్యక్షులు చిదంబర్‌రెడ్డి, వైస్ ఎంపిపి పోతూరి రవీంద్ర నాయుడు, సర్పంచ్ వెంకటరమణ నాయుడు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రలో పాల్గొన్న బొజ్జా తిరుమలేష్

**కడప వైద్య విభాగం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కన్యా కుమారి నఉంచి కాశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర మంగళవారం ఏపీలోని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో ప్రారంభమైన సందర్భంగా రాహుల్ గాంధీతో పాటు పాదయాత్రలో పాల్గొన్న ఎన్ఎస్‌యై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొజ్జా తిరుమలేష్ కొంత దూరం ఆయనతో పాటు కలిసి నడిచారు. రాష్ట్రంలో విద్యార్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్న నిరుద్యోగ సమస్యలపై మాట్లాడారు. రాష్ట్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలపై చర్చించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఏపీకి ప్రత్యేక హోదా విభజన చట్టంలోని హామీలు అమలు చేయాలంటే రాహుల్ గాంధీతోనే సాధ్యమని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దువ్వూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కడప-కర్నూలు జాతీయ రహదారిపై చింతకుంట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో దొరబాబు (44) అనే వ్యక్తి మరణించాడు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని మనే రాంపల్లె గ్రామానికి చెందిన దొరబాబు తన వ్యక్తిగత పని మీద సోమవారం సాయంత్రం మైదుకూరుకు మోటారు సైకిల్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా చింతకకుంట వద్ద డివైడర్‌ను ఢీకొన్నాడు. దీంతో దొరబాబుకు తీవ్ర గాయాలు కాగా వెంటనే చికిత్స నిమిత్తం 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. ప్రొద్దుటూరు ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దువ్వూరు పోలీసులు తెలిపారు.

## పంట కోత ప్రయోగాలపై అవగాహన

**దువ్వూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



స్థానిక రైతు భరోసా కేంద్రంలో మంగళవారం పంట కోత ప్రయోగాలపై రైతు భరోసా కేంద్రాల్లో పని చేస్తున్న సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని వ్యవసాయాధికారి అమర్‌నాథ్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్‌లో సాగు చేసిన వరి, మొక్కజన్న, జొన్న పంటల దిగు బడులను ఎలా గుర్తించాలి ఎలా చేయాలనే అంశాలపై శిక్షణ ఇచ్చారు. ముందుగా గ్రామాల వారీగా రైతుల పేర్లను సర్వే నెంబర్ల వారీగా ఎంపిక చేయాలన్నారు. జిల్లా అధికారులకు పంపితే అక్కడి నుంచి వచ్చిన జాబితా మేరకు రైతు పొలంలో పంట కోత ప్రయోగం చేయాల్సి ఉంది. పంట కోత ప్రయోగం చేయడం వలన రైతులకు ఎంత దిగుబడి వచ్చిందనే అంశంపై వివిధ రకాల రాయితీలు ఉంటాయన్నారు. దిగుబడి ఎక్కువగా వస్తే ఎటువంటి రాయితీలు రావని, ఏవైనా ప్రకృతి వైపరీత్యాలతో దిగుబడి తగ్గితే ఈ పంట కోత ప్రయోగం వల్ల ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ విషయంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఓ ప్రమీల, ఉద్యానవశానశాధికారి రామ కృష్ణ, వీఏవోలు పాల్గొన్నారు.

## బంగారు గొలుసు, రెండు ఉంగరాలు చోరీ

**దువ్వూరు, అక్టోబరు 18, ప్రభాతవార్త:**

మండల కేంద్రమైన దువ్వూరులో సోమవారం ఓ యువతి మెడలోని గొలుసు, చేతికి ఉన్న 2 ఉంగరాలు దొంగలించినట్లు దువ్వూరు పోలీసులు తెలిపారు. మండల పరిధిలోని కృష్ణంపల్లె గ్రామానికి చెందిన ఒక యువతి దువ్వూరులో రక్తపరీక్షలు నిర్వహించే ల్యాబ్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తోంది. అందులో భాగంగా మంగళవారం ల్యాబ్‌లో తన పని చేసుకుంటుండగా బాషా అనే వ్యక్తి ఆ యువతిని కత్తితో బెదిరించి మెడలోని గొలుసు, 2 ఉంగరాలను తీసుకెళ్లినట్లు యువతి ఫిర్యాదు చేసింది. బంగారు గొలుసు మెడలోనుంచి లాగడంతో మెడ చుట్టూ ఎర్రగా కందినట్లు తెలిపారు. యువతి ఫిర్యాదు మేరకు బంగారు విలువ సుమారు రూ.70వేలు ఉంటుందన్నారు. ఘటనా స్థలాన్ని మైదుకూరు రూరల్ సీఐ నరేంద్రరెడ్డి, ఖాజీపేట ఎస్సై కుళాయప్పలు పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రాజగోపాల్ రెడ్డి విగ్రహావిష్కరణ జయప్రదం చేయండి

**గాలివీడు.అక్టోబర్ 18 ప్రభాతవార్త**



దివంగత మాజీ మంత్రి రాజగోపాల్ రెడ్డి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాయచోటి టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి టిడిపి నాయకులుకు, కార్యకర్తలకు సూచించారు. మంగళవారం స్థానిక ఆర్ఆర్ కళాశాలలో విగ్రహావిష్కరణ ఏర్పాట్లును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మా తండ్రి దివంగత మంత్రి రాజగోపాల్ రెడ్డి జన్మదినము ఈ నెల 20న కావడంతో ఆ రోజున విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. మా తండ్రి అత్యంత ఆప్తులు మిత్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమానికి హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు రవీంద్రబాబు, రాయచోటి టిడిపి అధ్యక్షులు వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి వెంకటశివారెడ్డి, మాజీ ఎంపిపి వెంకటనారాయణరెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్ సత్యరెడ్డి, సర్పంచ్ పార్థసారధిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు మహమ్మద్ రియాజ్, చినపరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, భద్రప్ప, టిడిపి నాయకులు డాక్టర్ రామ చంద్రారెడ్డి, ఉదయ్‌కుమార్, అనిల్ కుమార్‌రెడ్డి, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోపనపల్లె ఇరుగులమ్మ ఆలయంలో చోరీ

**గాలివీడు.అక్టోబర్ 18 ప్రభాతవార్త**



మండల పరిధిలోని గోపనపల్లె గ్రామం పూజారివాండ్లపల్లెలో ఉన్న ఇరుగులమ్మ తల్లి ఆలయంలో సోమవారం రాత్రి హుండీని గుడి బయటకు తీసుకెళ్లి దుండ గులు పగలగొట్టి అందులో ఉన్న డబ్బులు, విలువైన ఆభరణాలు, వస్తువులను తీసుకెళ్లారని ఆలయ కమిటి సభ్యులు తెలిపారు. అందులో దాదాపు 30 వేల వరకు డబ్బులు, విలువైన వస్తువులు ఉన్నట్లు తెలిపారు. సోమవారం రాత్రి గుడిలో హుండీ ఉన్నట్లుగా గుర్తించిన గ్రామస్థులు మంగళవారం తెల్లవారుజామున గుడిలో హుండీ మయమవ్వడంతో చుట్టు ప్రక్కల అన్వేషించగా గుడికి వెనుక భాగంలో హుండీని ద్వంసం చేసి అందులో ఉన్న డబ్బులు వస్తువులు ఎత్తుకెళ్లి హుండీని అక్కడే వదిలి వెళ్లినట్లుగా గ్రహించామన్నారు. ఈ ఘటనపై గ్రామస్థులు స్థానిక పోలీస్ లకు పిర్యాదు చేయగా మంగళవారం గుడిప్రాంగణాన్ని పరిశీలించి విచారించారు.

## ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజినీర్(సివిల్) శేషారెడ్డికి పదోన్నతి

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



ఏపీ జెన్‌కో చీఫ్ ఇంజినీర్ (సివిల్) ఎన్.శేషారెడ్డి పదోన్నతి పొందిన సందర్భంగా తొలిసారిగా ఆర్టీపీపీకి మంగళ వారం వచ్చిన సందర్భంగా ఆయనను మర్యాద పూర్వకంగా ఏపీ ఎలక్షన్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నా శివయ్య, జెన్‌కో కార్యదర్శి గంగా ధర్‌రావు, ప్రాంతీయ ప్రెసిడెంట్ బాల సుబ్బన్నలు కలిశారు. ఈసందర్భం గా వారు మాట్లాడుతూ భూములు కోల్పోయి ఉపాధి లేని వారికి కాంట్రాక్టు లేబర్ అయినా ఉపాధి కల్పించాలని కోరడం జరిగిందని వారు తెలిపారు.

## రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్‌కు అభినందన సభ

**కడప వైద్య విభాగం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**

జనవికాస్ సేవా సమితి అనే సంస్థ పెట్టి ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తూ జిల్లా స్థాయిలో రాష్ట్ర స్థాయిలో మంచి పేరు పొంది జాతీయ స్థాయి వరకు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు తీసుకున్న వ్యక్తి జనవికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్ అని పలు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు మన్సూర్ అలీఖాన్, యూసుఫ్ బాషా, మస్తాన్ బాషా, గణేష్, స్ఫూర్తి వెంకటేష్ విలేకరులతో తెలిపారు. జనవికాస్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాహిర్ గత నెల డాక్టరేట్ వచ్చిన విషయం తెలిసిందే. తాహిర్‌కు డాక్టరేట్ వచ్చిన శుభ సందర్భంగా చాంద్‌బీ చారిటబుల్ ట్రస్ట్, ది బాడీ బిల్డర్స్ అసోసియేషన్ మరియు జన వికాస్ ప్రతినిధుల, పలు స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని మిస్టర్ ఫిట్ జిమ్‌లో అలహాబాద్ బ్యాంక్‌పైన శివాలయం దగ్గర బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అభినందన సభ ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రేయోభిలాషులు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

## లక్కిరెడ్డిపల్లె మార్కెట్ వైస్‌ఛైర్మన్‌గా షాజహాన్

**లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



లక్కిరెడ్డిపల్లె మార్కెట్ వైస్‌ఛైర్మన్‌గా షాజహాన్ ఎంపికయ్యారు. వైఎస్ఆర్ పార్టీలో కొనసాగి పార్టీకి సేవ చేసినందుకు గుర్తించిన రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి, ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

## బార్మీ అన్నదానం

**కడప కార్పొరేషన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



కడప నగరంలోని హబీబుల్లా వీధిలో బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ యూత్ అసోసియేషన్ గౌరవ ఉపాధ్యక్షుడు షేక్ అల్లాబకాష్ ఆధ్వర్యంలో ఘనంగా బార్మీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ బి.ఆరీఫుల్లా, టీడీపీ కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి వి.ఎస్.అమీర్‌బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవిత్రమైన మిలాదున్నబీ మాసోత్సవాలను పురస్కరించు కొని బార్మీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో పుణ్య కార్యమన్నారు. బార్మీ కార్యక్రమం నిర్వహించిన అల్లాబకాష్‌ను అభినందించారు. కార్యక్రమంలో జిల్లా ప్రముఖులు గోవర్ధన్‌రెడ్డి, కృష్ణమూర్తి, శివకొండారెడ్డి, కుమార్, నాసర్ అలీ, అల్తాఫ్, అభిమానులు పాల్గొన్నారు.

## హజరత్ రఖిబ్‌షా వలీ దర్గా ఉరుసు ఉత్సవాలు

**కడప కార్పొరేషన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



కడప నగరంలోని మోచంపేటలో వెలసిన చారిత్రాత్మకమైన హజరత్ రఖిబ్‌షా వలీ దర్గా ఉరుసు ఉత్సవాల్లో అంతర్జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ బి.ఆరీఫుల్లా పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో రఖీబ్‌షావలీ దర్గా ఎంతో చారిత్రాత్మకమైదని, ఈ ఉత్సవాల్లో పాల్గొని ప్రార్థనలు చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ సెక్రటరీ షేక్ సలీంబాషా, భక్తులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రకు సంఘీభావం తెలిపిన వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు క్రైం, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్రకు ప్రొద్దుటూరు మాజీ శాసనసభ్యులు నంద్యాల వరదరాజులు ఒడ్డి తన సంఘీభావం తెలిపారు. కేరళ నుంచి ప్రారంభమైన భారత్ జోడో యాత్ర మంగళవారం ఏపీ సరిహద్దులోని కర్నూలు జిల్లాలో ప్రవేశించిన సందర్భంగా సుదీర్ఘ కాలం కాంగ్రెస్ పార్టీలో శాసనసభ్యునిగా 25 సంవత్సరాలు పని చేసిన స్మృతులను గుర్తు చేసుకొని భారత్ జోడో యాత్రకు సంఘీభావం తెలిపానని ఆయన అన్నారు.

## ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటి పేరు మార్చడం దుర్మార్గం

### రాజంపేటలో టిడిపి రిలే దీక్షలు ప్రారంభం

**రాజంపేట అర్బన్, అక్టోబరు 18 ప్రభాతవార్త**



ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్శిటి పేరు మార్చడం జగన్ సర్కార్ దుర్మార్గమని తెలుగుదేశంపార్టీ నాయకులు ధ్వజ మెత్తారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా వద్ద తెలుగుదేశంపార్టీ ఎన్‌టిఆర్ యూనివర్శిటి పేరు మార్చినందుకు నిరసనగా రిలేదీక్షలు చేపట్టింది. ఈ దీక్షల్లో పాల్గొన్న నేతలు మాట్లాడుతూ అధికారం ఉందని ఇష్టమొచ్చినట్లు ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మంచి పద్ధతి కాదన్నారు. దేశ రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక చరిత్ర సృష్టించిన నందమూరి తారక రామారావు పేరుతో యూనివర్శిటి ఉంటే ఏకపక్షంగా అధికా రాన్ని అడ్డుపెట్టుకొని పేరు మార్చడం సిగ్గుచేటు అన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో టిడిపి అసెంబ్లి ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్‌రాయుడు, పార్టీ నాయకులు యెద్దల సుబ్బరాయుడు, డాక్టర్ సుధాకర్, టి.లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షుడు దగ్గుపాటి మణి, గ్రామీణ అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు, జిల్లా కమ్మ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గొల్లపూటి శివ, బాప నయ్యనాయుడు, ఇడిమడకల కుమార్, చంద్రమౌళి, మున్సిపల్ కౌన్సిలర్ తుపాకుల అశోక్ కుమార్, టి.సంజీవరావు, అద్దేపల్లె ప్రతాప్‌రాజు, అబూబకర్, బాలాజి, మల్లికార్జున నాయుడు పాల్గొన్నారు.

## ర్రాష్ట స్థాయి క్రీడకు ఎంపికైన సాయిశరణ్య

**ఓబులవారిపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



ఓబులవారిపల్లె మండలం చిన్నఓరంపాడు ప్రాథమిక పాఠశాలలో విద్యనభ్య సిస్తున్న జి.సాయిశరణ్య రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక కావడం ఎంతో అభినందనీయమని ఎంఈవో పద్మజ అన్నారు. చిన్నఓరంపాడు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న ఈ విద్యార్థిని ఎంతో చురుగ్గా క్రీడలు ఆడడం హర్షించదగ్గ విషయమన్నారు. విద్యార్థిని తల్లిదండ్రులను ఆమె అభినందించారు. పాఠశాల ఉపా ధ్యాయులు వసుంధర, శైలజను అభినందించి ఇలాంటి విద్యార్థుల్లో సృజనా త్మకతను వెలికితీయడం గొప్ప విషయమని ఆమె అన్నారు.

## ఏ కష్టం వచ్చిన ప్రజలకు జగనన్న ఉంటారు

### - గడప గడప కార్యక్రమంలో వైఎస్. అవినాష్‌రెడ్డి

**చక్రాయపేట, అక్టోబర్ 18ప్రభాతవార్త:**



కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్. అవినాష్‌రెడ్డి మంగళవారం వైఎస్సార్ జిల్లా చక్రాయపేట మండలంలో వరికుంట పల్లె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి అక్క చెల్లెమ్మలను, అవ్వతాతలను, అన్నాతమ్ముళ్లను అప్యాయంగా పలకరించారు. ఏ కష్టం వచ్చిన ప్రజలకు జగనన్న అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఊటుకూరు సురేష్‌రెడ్డి, ఊటుకూరు మధుసూదన్‌రెడ్డి, రామాంజుల అధ్వర్యంలో వైఎస్. అవినాష్‌రెడ్డి సమక్షంలో 15 కుటుంబాలు వైఎస్సార్‌సిపి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సిపి కార్యకర్తలు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైల్వేకోడూరులో పందుల స్వైర విహారం..

**ఓబులవారిపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు పట్టణంలో రోజు రోజుకు ఎటు చూసినా చెత్తా చెదారంతో దుర్గంధం వెదజల్లుతుండడంతో పాటు పందులు వందల సంఖ్యలో స్వైర విహారం చేస్తూ ప్రజలకు రాత్రిపూట నిద్ర లేకుండా చేస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధిత పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. రాత్రివేళల్లో వీధుల్లో పందులు అరుపులతో మరో పక్క కుక్కలు వాటి వెంట పడి స్వైర విహారాలు చేయడం వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉందని వారంటున్నారు. పందులకు చెందిన యజమానులు ప్రభుత్వ అధికారుల నుంచి లైసెన్సులు పొంది ఊరి బయట వాటిని నిల్వ ఉంచి కట్టడి చేసుకుని జీవనం సాగించేలే తప్ప ఇలా రోడ్లపై వదిలేస్తే రోగాలు ప్రభలుతాయని పలువురు ఆరోపిస్తున్నారు. మరో పక్క వర్షాకాలంలో కొన్ని ప్రదేశాల్లో చెత్తా చెదారం డంప్ చేయడం వల్ల పందులు, పశువులు అక్కడే తిష్ట వేసి దుర్గంధం వెదజల్లేలా అక్కడ చెత్త యార్డులు అంటు రోగాలకు నిలయాలుగా మారుతున్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, పంచాయతీ అధికారులు చర్యలు తీసుకొని పందుల నుంచి పట్టణ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

## పండ్ల తోటలకు డ్రోన్ ద్వారా డెమో సులభతరం

**ఓబులవారిపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:**



ఆధునిక కాలంలో డ్రోన్ల సహాయంతో పంట పొలాలకు ఎరువులను డెమో చేయడం ఎంతో సులభతరమని ఏవో శ్రీరాములు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బాలిరెడ్డిపల్లె గ్రామంలో అరటి, పసుపు పంటలకు డ్రోన్ ద్వారా ఎరువులను పిచికారి చేసి పంట పొలాలకు చల్లడంతో తెగుళ్లు నివారించడంతో పాటు ఎటువంటి కీటకాలు, తెగుళ్లు సోకకుండా ఉంటుందని ఈ సులభతర పద్ధతిని మిషన్ల ద్వారా డ్రోన్ సాయంతో ఎరువులను పిచికారి చేసి పంపిణీ చేయడంతో అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఈ అవకాశాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఓ ఆశా, అగ్రికల్చర్ అధికారులు మధు, ఏఏబీ ఛైర్మన్ సుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు బాబుల్‌రెడ్డి, లోకేష్‌రెడ్డి, ప్రకృతి వ్యవసాయం సభ్యులు దేగల శ్రీనివాసులు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం

**బద్వేలు రూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త :**


హస్తవరం శ్రీనివాసులు (ఫైల్ ఫోటో)

మండల పరిధిలోని పుట్టాయపల్లె పంచాయతీలో హస్తవరం రమణ కుమారుడు శ్రీనివాసులు కమలకూరు ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ ఉండేవాడని, పాఠశాలకు వెళ్ళి తిరిగి ఇంటికి సమయానికి వచ్చేవాడని, అయితే మంగళవారం పాఠశాలకు వెళ్ళి తిరిగి రాకపోవడంతో విద్యార్థి తల్లిదండ్రులు చుట్టుప్రక్కల గాలించినా ఆచూకీ కన్పించకపోగా బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ మేరకు ఎస్ఐ చంద్రశేఖర్ కేసు నమోదు చేసి ధర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ అబ్బాయి స్థానిక ప్రజలకు ఎవరికైనా కనపడితే సీఐ 9121100625, ఎస్ఐ 9121100628 నెంబర్లకు సమాచారం అందించాలని తెలిపారు.

## అసాధారణ సాహితీ వేత్త విశ్వనాథ సత్యనారాయణ

**బద్వేలు, అక్టోబరు 18 ప్రభాతవార్త :**



ఆధునిక సాహితీ వేత్తలలో అసాధారణమైన కృషి చేసిన కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ మహనీయుడని మహా కవయిత్రి మొల్ల సాహితీపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు విద్వాన్ గానుగపెంట హనుమంతరావు పేర్కొన్నారు. వివిధ సాహితీ ప్రక్రియలు స్పృశించి, రచనలు చేశారన్నారు. తెలుగు సాహిత్యంలో మొట్టమొదట జ్ఞానపీఠ అవార్డును స్వీకరించిన మహా కవి విశ్వనాథ అని నివాళులర్పించారు. కార్యాలయంలో విశ్వనాథ 47వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. తొలుత ఆయన ఆత్మ శాంతికి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పీఠం ఉపాధ్యక్షులు రాఘవరాజు, పట్టాభి రామరాజు, మహిళా కార్యదర్శులు స్వర్ణలత, పార్వతి, కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## 1వ తరగతి నుండి 10వ తరగతుల వరకు చెవిటి మూగ (బధిర) బాలబాలికలకు ప్రవేశాలు

**కడప, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

హెలన్ కెల్లర్స్ బడిల ఉన్నత పాఠశాల, పునరావాస కేంద్రం, కడప వారు 1వ తరగతి నుండి 10వ తరగతుల వరకు వైఎస్ఆర్ కడవి, అన్నమయ్య, అనంతపురం, శ్రీ సత్య సాయి, కర్నూలు, నంద్యాల, చిత్తూరు, తిరుపతి, నెల్లూరు, ప్రకాశం జిల్లా చెవిటి-మూగ (బరిగే) బాలబాలినందు ప్రవేశాలు కల్పిస్తున్నారు. వీరిత ఉచిత విద్య, హాస్టలు వసతి కల్పిస్తారు. తమ చెవి-ముగ బాలబాలికలను 1వ తరగతి నుండి 10వ తరగతుల వరకు హెలెన్ కెల్లర్స్ బరికల ఉన్నత పాఠశాల, పునరావాస కేంద్రతి కడపలో చేర్చబడిన తల్లిదండ్రులు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లను తీసుకొని తన చెవిటి మూగ అబ్బయి , అమ్మాయిలను పిలుచుకొని హింసీ కెర్స్ పాఠశాల, పునరావాస కేంద్రం, రాజీవ్ గృహకు రోడ్డు, సెంట్రల్ జైలు దగ్గర. రామాంజనేయపురం, కడప- 516002 ను రావలయునవి హెలెన్ కెల్లర్స్ విద్యాసంస్థ జనరల్ సెక్రటరీ ఈ కరస్పాండెంట్ డాక్టర్ వి. ఖాన్ తెలియజేశారు.

## ఓటర్లుగా నమోదు చేసుకోండి : పిఆర్‌టియు

**బద్వేలు, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

త్వరలో జరగబోవు పశ్చిమ రాయలసీమ శాసన మండలి ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్ ఎన్నికలకు గాను అర్హత గల ప్రతి ఒక్కరూ విధిగా ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పిఆర్‌టియు వైఎస్సార్ జిల్లా ప్రధాన కార్యదర్శి మానుగుంట రవి శంకర్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఏ.బి.రామకృష్ణం రాజు లు ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు. గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయ ఓటర్లుగా నమోదు చేసుకునే ఫారం-18, ఫారం-19లు జిల్లా పిఆర్‌టియు కార్యాలయంలో జిల్లాలోని మండల పిఆర్‌టియు కార్యాలయాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు అల్లూరి వెంకట రమణ, జిల్లా కార్యదర్శి రవీంద్ర పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలను పరిష్కరించాలి




**బద్వేలు రూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

స్థానిక మార్కెట్ యార్డు వెనుక సుందరయ్య భవన్ నందు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు బద్వేలు ప్రాజెక్టు మహాసభ ఆర్.హుస్సేనమ్మ ఆధ్వర్యంలో నిర్వ హించారు. సమావేశానికి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఉమ్మడి కడప జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఐ.ఎస్.సుబ్బమ్మ, సీఐటియు జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడీల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ సదుపాయం కల్పించాలని, రిటైర్డ్ బెనిఫిట్స్ క్రింద రూ.5 లక్షలు, పింఛన్ వేతనంలో సగం ఇవ్వాలని, మరణించిన వారికి 50 లక్షలు రూపాయలు భీమా అమలు చేయాలని, రేషన్ కార్డులు, సంక్షేమ పథ కాలు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటియు జిల్లా కార్యదర్శి నాగేంద్రబాబు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సుభాషిణి, విజయమ్మ, అనురాధ, ప్రభావతి, అరుణకుమారి, పద్మ, ఉమ, లక్షుమ్మ, విజయశాంతి, సీయోను కుమారి పాల్గొన్నారు.

## 21 నుండి కుటుంబ డాక్టర్ విధానము

### రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారిణి డాక్టర్ పి. రమాదేవి

**మైదుకూరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ ఫిజీషియన్ విధానం అక్టోబర్ 21వ తేదీ నుండి అమలు అవుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ డాక్టర్ వైఎస్ ఆర్ ఫ్యామిలీ ఫిజీషియన్ నోడల్ అధికారిణి డాక్టర్ పి.రమాదేవి పేర్కొన్నారు. మంగళవారం ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని కొత్తపేట, రావులపల్లె సచివాలయంలను ఆమె తనిఖీ చేసి అక్కడ యం ఎల్‌హెచ్‌పిలకు, ఏయన్‌యంలకు ఆశా కార్యకర్తలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు సచివాలయంలో గర్భవతులకు, బాలింతలకు, పాలిచ్చు తల్లులకు, చిన్నారులకు, కౌమరులకు, ఆరోగ్య సేవలు, అంటు వ్యాధుల నివారణ సేవలు, అసంక్రమిత వ్యాధుల, సాధారణ కంటి పరీక్షల సేవలు, చెవి, ముక్కు, గొంతు, నోటి పరిరక్షణ సేవలు వృద్ధులకు ఆరోగ్య పరీక్షలు యన్‌సిడిసిడి, రోగులను పరీక్షించిన తరవాత దీర్ఘ కాలిక రోగులను పరీక్షిస్తారు. .డాక్టర్ వై ఎస్ ఆర్ హెల్త్ క్లినిక్స్ లో 67 రకాల మందులు ఉంటాయని,34 రకాల పరీక్షలు చేస్తారని రమాదేవి తెలిపారు. తరవాత 104 సంచార వాహనం రాష్ట్ర అధికారిణి వెంట జిల్లా ఆరోగ్యవిస్తరణ అధికారి యంవి వి ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జి. బాలకొండ్రాయుడు, 104 డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, మండల ఆరోగ్య విస్తరణ అదికారులు మాచనూరు రాఘవయ్య, బి.నాగభూ షణం, సూపర్ వైజర్ సునీల్ కుమార్, ఎల్‌డి కంప్యూటర్ ఉదయ్ కుమార్, యంఎల్ హెచ్ పి శిరీష, ఏయన్‌యం ఆదిలక్ష్మి, ఆశా కార్యకర్త కాశీరత్నమ్మ, డిఇఓ లలిత, 104 సంచార వాహనం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కందుల శ్రీనివాసరెడ్డి వర్ధంతి

**కడప, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**



కడప నగర శివారులోని కెఎస్‌ఆర్‌ఎం కళాశాలలో కీర్తి శేషులు కందుల శ్రీనివాస రెడ్డి 43వ వర్ధంతిని కళాశాల ప్రాంగణంలో ఈరోజు అనగా 18 అక్టోబర్ 2022 మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 1979వ సంవత్సరంలో డిల్లీలో ఇంజినీరింగ్ అభ్యసిస్తు రోడ్డు ప్రమాదంలో మరణించారని,ఆయన లేని లోటు లేకుండా వారి పేరు మీద కళాశాలను స్థాపించి శంకుస్థాపన చేశారని, నేడు కళాశాలలో చదువుతున్న విద్యార్థులను చూసి తమ యొక్క బాబాయిని చూస్తున్నామని గుర్తు చేశారు. అనంతరం ఆశా నిలయం (చెవిటి మూగ) విద్యార్థినీ విద్యార్థులకు ప్రకాశం పల్లె సీకే దిన్నె మండలంలోని స్కూలు నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ చైర్మన్ కందుల మదన్మోహన్ రెడ్డి, కరస్పాండెంట్, ట్రెజరీ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), ప్రధాన చార్యులు డాక్టర్ శ్రీ వి ఎస్ ఎస్ మూర్తి, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి శ్రీ అమర్నాథ్ రెడ్డి, కళాశాలన్ ఏస్ఏస్ విభాగం సమన్వయకర్త సురేష్ బాబు, అధ్యాపకులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ధూప దీప నివేదనలకు ఐదు దేవాలయాలు ఎంపిక

**రామాపురం.అక్టోబర్ 18 ప్రభాతవార్త**

మండలంలో ధూప దీప నైవేద్యాలకు ఐదు దేవాలయాలుకు నిధులు మంజూరైనట్లు రాయచోటి శాసనసభ్యులు శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. ఆలయాలలో పని చేసే అర్చకులుకు ప్రతి నెల 5000 జీవన భృతి ఇస్తారని ఆయన అన్నారు. అలాగే ఆలయాలలో ధూపదీప నైవేద్యాలు వచ్చిన భక్తులకు అందించాలన్నారు. ఎంపికయిన గ్రామాలలో బండపల్లె గ్రామం పొత్తుకూరుపల్లె హరిజనవాడ, బండపల్లె హరిజనవాడ, బండపల్లె హరిజనవాడ, సుద్దమల్ల హరిజనవాడ, కసిరెడ్డి గారి పల్లె గ్రామంలో సూర్యనారాయణపురం మంగళపల్లె హరిజనవాడ ఆలయాలు ఎపికయినట్లు తెలిపారు. మరిన్న దేవాలయాలకు వీటి కింద ప్రతి పాదనలు పంపడం జరిగిందని ఆయన అన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**సంబేపల్లె.అక్టోబర్ 18 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి గుట్టపల్లె వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కదిరి వెంకటరమణకు తీవ్రగాయాలయ్యాయి. పోలీస్‌లు వివరాల మేరకు కెవీ పల్లి మండలం రెడ్డి వారిపల్లెకు చెందిన కదిరి వెంకటరమణ తన ద్విచక్రవాహనంలో గుట్టపల్లిలో బందువుల ఇంటికి వస్తూ ఉండగా గుట్టపల్లి వద్దకు రాగానే రాయచోటి వైపు నుంచి వస్తున్న లారీ అతనిని ఢీకొట్టడంతో గాయాలయ్యాయి. గాయపడిన అతనిని రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

## లోకేష్ పర్యటనకు తరలి వెళ్లిన నాయకులు

**సంబేపల్లె.అక్టోబర్ 18 ప్రభాతవార్త**



టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ బాబు కడప జిల్లా పర్యటనలో భాగంగా స్థానిక నాయకులు మంగళవారం తరలి వెళ్లారు. ప్రొద్దుటూరు తేదేపా ఇన్‌చార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి అక్రమంగా అరెస్ట్ చేసి కడప సెంట్రల్ జైల్లో పెట్టడంతో పరామర్శించేందుకు ఆయన పర్యటనలో భాగంగా స్వాగతం పలికేందుకు తరలి వెళ్లారు. కడప సెంట్రల్ జైల్ ప్రాంగణంలో మాజీ ఎమ్మెల్యే రాయచోటి టిడిపి ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో సంబేపల్లె జెడ్‌పిటిసి మాజీ సభ్యులు మల్లు నరసారెడ్డి, మండల అధ్యక్షులు చిన్నరెడ్డెయ్య యాదవ్, రాజంపేట పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కునాసి సుబ్బరాజు, నూరు ఎకరాల రంగారెడ్డి, దేవపట్ల భాస్కర్‌రెడ్డి, రౌతుకుంట టిడిపి నాయకులు ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి వెళ్లి మరింత కష్టపడి పనిచేయండి

### లోకేష్‌ను కలిసిన జగన్‌మోహన్‌రాజు

**రాజంపేట అర్బన్, అక్టోబరు 18 ప్రభాతవార్త**


టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌తో మాట్లాడుతున్న జగన్‌మోహన్‌రాజు

రాజంపేట నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు మరింత కష్టపడి పనిచేయాలని తెలుగు దేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సూచించారు. కడప జిల్లా పర్యటనకు వచ్చిన లోకేష్‌ను రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు మంగళవారం కలిశారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితి గురించి వివరించారు. ఈ సందర్భంగా లోకేష్ జనంలోకి పార్టీని తీసుకెళ్లాలని కోరారు. నియోజకవర్గవ్యాప్తంగా పార్టీని అభివృద్ధి చేసి ప్రజలకు చేరువ కావాలని కోరారు. జగన్‌మోహన్‌రాజు వెంట పార్టీ నాయకులు రాష్ట్ర మాజీ కల్లుగీత ఆర్థిక సంస్థ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య, మాజీ మార్కెట్‌కమిటి ఛైర్మన్ సురేష్‌రాజు, హరినాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## సచివాలయ ఇంజనీర్లకు సన్మానం

**బద్వేలు రూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త :**



జగనన్న కాలనీలో దాదాపు 100 ఇళ్లను పూర్తి చేసిన సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణయ్య ఆధ్వర్యంలో మండల పరిధిలోని 10 పంచాయతీల సచివాలయాలలో ఇంజనీర్లను ఎంపీడీవో కార్యాలయంలో సన్మానించారు. కార్యక్రమంలో జడ్పీటీసి చిన్న పోలిరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, హౌసింగ్ డిఈ రాజారత్నం, ఈవోపిఆర్‌డి పాల్గొన్నారు. ఎంపీడీవో మాట్లాడుతూ పేదలకు కేటాయించిన ఇళ్లను అనతి కాలంలోనే నిర్మించి ఇవ్వడంతో ఇంజనీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. వైసీపీ సీనియర్ నాయకులు రామసుబ్బారెడ్డి, జడ్పీటీసి చిన్నపోలిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా ప్రకటించిన ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసిన సచివాలయ ఇంజనీర్లను అభినందించారు. కార్యక్రమంలో సచివాలయ ఇంజనీర్లు తిప్పనపల్లి జయ గీతాంజలి, పుట్టాయపల్లి వెంకట సుబ్బారెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, గంగాధర్, షర్మిల, తిరుపతిరెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, సుధాకర్‌రెడ్డి, వనంపుల నరసింహారెడ్డి, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గడప గడపకు ప్రభుత్వ ఫలాలు : ఎమ్మెల్యే

మదనపల్లె, అక్టోబర్ 18 ప్రభాతవార్త :



గడప గడపకు ప్రభుత్వ ఫలాలు మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే నవాజ్ బాషా తెలిపారు. మంగళవారం పట్టణంలోని 14వ ఎన్‌విఆర్ లేవుట్ సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవరత్న పథకాలు బుక్‌లెట్‌ను గడప గడపకు తీసుకు వెళ్ళి లబ్ధిదారులకు అవగాహన కల్పించారు. వార్డులో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకొని అభివృద్ధి పనులకు వేగవంతంగా చర్యలు చేపట్టనున్నట్లు ప్రజలకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను మంజూరు చేస్తున్నారన్నారు. అర్హత ఉండి పథకాలు పొందని వారు సచివాలయాల్లో ధరఖాస్తు చేసుకుంటే వెంటనే మంజూరు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా నిరుపేదల సంక్షేమం కోసం పథకాలు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, ఛైర్మెన్ మనూజారెడ్డి, వైస్‌ఛైర్మెన్ జింకా చలపతి, కౌన్సిలర్లు ఎస్‌ఎ.షబాన, డిష్‌రామ క్రిష్ణారెడ్డి, నాయకులు రఫి, ఎస్‌ఎ.కరీముల్లా పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో జేఎన్‌టియు క్రికెట్‌టీమ్ ఎంపిక

మదనపల్లె, అక్టోబర్ 18 ప్రభాతవార్త :



ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జేఎన్‌టియు క్రికెట్ టీమ్ ఎంపిక జరిగింది. రెండురోజులు పాటు క్రికెట్ సెలక్షన్ కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించినట్లు డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. సెక్రటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ బి.జోగిరెడ్డి ఆధ్వర్యంలో ఈ ఎంపిక జరిగిందన్నారు. ఈ సెలక్షన్‌లో జేఎన్‌టియు అను సంధానమైన కళాశాల క్రికెట్ ఆటగాళ్ళు 11మందిని ఎంపిక చేసి సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటి టోర్నమెంటులో పాల్గొనే అవకాశం కల్పించామన్నారు. విద్యార్థులు విద్యారంగంలోనే కాకుండా క్రీడారంగంలో కూడా ప్రతిభను చాటాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్, పీడిఓ, హెచ్‌ఓడిలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటిలో ఉద్యోగుల ప్రక్షాళన
### కీలకపోస్టులకు ఇన్‌చార్జులే దిక్కు

మదనపల్లె, అక్టోబర్ 18 ప్రభాతవార్త :

అన్నమయ్య జిల్లాలోనే సెలక్షన్ గ్రేడ్ మున్సిపాలిగా ఉన్న మదనపల్లె మున్సిపాలిటిలో భారీగా ఉద్యోగుల ప్రక్షాళన జరిగింది. అంతేకాకుండా కీలకంగా ఉంటూ ఖాళీగా ఉన్న ఫోస్టులకు ఇన్‌చార్జ్‌లను నియమించారు. గత కొన్నాళ్ళుగా ఇంజనీరింగ్‌శాఖలో డిఈ పోస్టు ఖాళీగా ఉండడంతో ఏఈ శీరీషను ఇన్‌చార్జ్ డియిగా నియామకం చేశారు. మున్సిపాలిటిలో ఒకఈఈ, ఇద్దరు డిఈలు, ముగ్గురు ఏఈలు ఉండాల్సి ఉండగా కేవలం ఇద్దరు ఏఈలే ఇంజనీరింగ్ శాఖలో బాధ్యతలు చేపడుతున్నారు. మేనేజర్ పోస్టు సుదీర్ఘంగా ఖాళీగా ఉండడంతో ఈ-1 పాండును ఇన్‌చార్జ్ మేనేజర్‌గా నియామకం చేశారు. ఇక పట్టణ ప్రణాళిక శాఖలో టిపిఓ పోస్టు ఖాళీగా ఉండడంతో సర్వేయర్ పూర్ణచంద్రను ఇన్‌చార్జ్ టిపిఓగా నియామకం చేశారు. పారిశుధ్య విభాగంలో ఉన్న 18మంది ఉద్యోగులు వివిధ శాఖలో డిపిటేషన్‌పై పని చేస్తుండగా వారందరిని పారిశుధ్య విభాగంలోనే పనిచేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. ఇంజనీరింగ్, పారిశుధ్య, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగం శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఆశావర్కర్ల నూతన కమిటీ ఎన్నిక

మదనపల్లెక్రైం, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో మంగళవారం ఆశా వర్కర్ల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీలో పట్టణ అధ్యక్షురాలిగా బి.చంద్రకళ, ఉపాధ్యక్షురాలిగా భాగ్యశ్రీ, ప్రధాన కార్యదర్శిగా సవిత, సహాయ కార్యదర్శిగా విమల, కోశాధికారిగా మల్లేశ్వరి, మరో పదిమంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ సమావేశం సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు జరిగాయి.

## త్రివిధ దళాలులో ఎన్‌సిసి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు

కురబలకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త:



త్రివిద దళాలులో ఎన్‌సిసి విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల్లో రాణిస్తారని బెంగుళూరు డిఫెన్స్ అకాడమికి చెందిన ప్యాకల్టి చీఫ్ అరుణకుమార్ అన్నారు. మంగళవారం మిట్స్ ఇంజనీరింగ్ కళా శాలలో నేషనల్ క్యాండిట్స్ విద్యార్థులకు గ్రాడ్యువేట్ కురీర్ ఆర్మీకోర్సస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థలతో ఎన్‌సిసి క్యాండిట్స్‌గా ఉన్నవారికి త్రివిధ దళాల్లో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉజ్వల భవిష్యత్తుకు బాట వేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడారు. ఎన్‌సిసి అధికారి నవీన్‌కుమార్, ఎన్‌సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐటి ఇండస్ట్రీలల్లో ఉద్యోగ అవకాశాలు మెండు

కురబలకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :



ఐటి ఇండస్ట్రీల్లో ఉద్యోగ అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని వెల్లూరు ఇన్‌స్ట్యూట్‌ప్లేస్‌మెంటు కోఆర్డినేటర్ డాక్టర్ అనూబైసెల్ చెప్పారు. మంగళవారం మిట్స్ కళాశాలలో ఉద్యోగ అవకాశాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి నైపుణ్యాలను వెలికితీసి స్కిల్స్‌ను పెంపొందించుకోవాలన్నారు. క్రిటికల్, క్రీయోటీవ్ థింకింగ్‌లో లాజికల్ వరల్డు పార్ట్ డీటైల్డ్, డిజిటల్, సిబాలిక్ ఆర్డర్ మ్యాథ్ వంటి అంశాలపై దృష్టి పెట్టాలని ఆయన కోరారు. విద్యార్థులు ఆన్‌లైన్ ఓపెన్‌కోర్సుపై దృష్టి సారించి హుసేనా ఎంపిటిఎల్ రిడెక్స్ వంటి సంస్థల నుంచి ఆన్‌లైన్ సర్టిఫికెట్లను పొందేలా ఉండాలన్నారు. పారిన్ లాంగ్వేజ్‌పై ప్రావీణ్యం పెంచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ చంద్రమోహన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మద్యం అధిక ధరలకు విక్రయిస్తే కేసులు బనాయిస్తాం

పీలేరు, అక్టోబర్ 18 ప్రభాతవార్త :



ప్రభుత్వ మద్యం దుకాణాల్లో పని చేసే సిబ్బంది మద్యం అధిక ధరలకు అమ్మరాదని చిత్తూరు మద్యం డిపో సబ్‌ఇన్స్‌పెక్టర్ రామక్రిష్ణశాస్త్రీ అన్నారు. ఎక్సైజ్‌సూపరిండెంట్ దయసాగర్, డిపో ఇన్స్‌పెక్టర్ లక్ష్మణరావుల ఆదేశాల మేరకు ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో పీలేరు పట్టణంలోని వివిధ మద్యం దుకాణాలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కొంతమంది మద్యం దుకాణాల్లోని సిబ్బంది అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. మద్యం సీసాలను కొనుగోలు చేసి అధిక ధరలు అమ్మినట్లు తేలితే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఆయన వెంట డిపో హెడ్‌కానిస్టేబుల్ నాగరాజు, కానిస్టేబుల్ కవిత, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## 20న ఉచిత వైద్యశిబిరం

కలికిరి, అక్టోబర్ 18 ప్రభాతవార్త:

కలకడ రోడ్డులోని కపిలేశ్వర ఆసుపత్రిలో ఈనెల 20న ఉచిత బోన్ మినరల్ డెన్సిటి వైద్యశిబిరం నిర్వ హిస్తున్నట్లు కపిలేశ్వర్ ఆసుపత్రి వైద్యాధికారి హిమబిందు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలనుంచి సాయంత్రం 4గంటల వరకు ఈ శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

## స్కూలు గేమ్స్ ఫెడరేషన్ క్రీడలకు ఎంపిక

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం అండర్- 14, 17 ఖోఖో కబడ్డీ, బ్యాడ్మింటన్ వాలీబాల్, షటిల్, అథ్లెటిక్స్ విభాగంలో ఈ ఎంపికలు జరిగాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి పెంచి నైపుణ్యత కలిగిన విద్యార్థినీ విద్యార్థులను మండల స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు తీసుకెళ్లాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, జయప్రకాష్, మాబు హుసేన్, అమృత, సుబ్బలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుజాత, వరలక్ష్మి, సోమశేఖర్, సతీష్, షబానా, షర్మిల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పీలేరులో తంబళ్లపల్లె నాయకుల హల్‌చల్

తంబళ్లపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మూడు రాజధానులకు అనుకూలంగా పీలేరు నియోజకవర్గంలో చేపట్టిన భారీ ర్యాలీలో తంబళ్లపల్లె నియోజక వర్గం నుంచి భారీ ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లడం విశేషం. ఉదయం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి వేలాదిగా వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు సైతం స్వచ్ఛందంగా పీలేరుకు తరలివెళ్లారు. తంబళ్లపల్లె నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేని కలిసి సన్మానించగా ఆయన తానిచ్చిన పిలుపు మేరకు భారీ ఎత్తున నాయకులు స్వచ్ఛందంగా తరలి రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. తంబళ్లపల్లె ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి పార్టీ మండల అధ్యక్షుడు రేపవన చౌడేశ్వర, ములకల చెరువు మార్కెట్ కమిటీ ఛైర్మన్ రజిని సురేంద్ర, మండల నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేని సన్మానించారు.

## మొరుసు కాపుల మహిళల బొట్టు - చిన్నారుల జుట్టు దేవరలు

తంబళ్లపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గంలోని మొరుసు కాపుల ఆచార వ్యవహారాలు సాంప్రదాయ బద్ధంగా పవిత్రంగా జరగడం ఆనవాయితీ, మొరుసు కాపులు నూతనంగా వివాహం జరిగిన కోడలుకు బొట్టు సాంప్రదాయబద్ధంగా అంద జేస్తారు. చిన్న పిల్లలకు (తలనీలాలు సమర్పించడం) జుట్టు దేవర్ల పేరుతో ఈ రెండు కార్యక్రమాలను మొరుసు కాపులు వైభవంగా జరుపుకుంటారు. ఈ కార్యక్రమాలకు వందలాది మంది హాజరై జాతరనే తలపిస్తుంది. శెట్టిఈ మొరుసు కాపుల్లోనే పలు కుటుంబాలు వేరువేరుగా ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆదివారం, సోమవారం ఒరెండు రోజులు తంబళ్లపలెన్ల మండలం మర్రిమాకుల పల్లె పంచాయతీ సమీపంలోని వీరభద్ర స్వామి ఆలయంలో తూగువారిబొట్టు, జుట్టు దేవరల కార్యక్రమాలు సర్పంచ్ జ్యోతి, దేవర పెద్ద వీరభద్ర స్వామిరెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా నూతన కోడళ్లకు బొట్టు అందించగా చిన్నారులకు స్వామి సన్నిధిలో జుట్టు దేవర్లు జరిగాయి. ఈ కార్యక్రమానికి తూగువారి దాయాదులు కర్ణాటక, బెంగళూరు, హైదరాబాదు నుంచి తరలివచ్చి బొట్టును పవిత్రంగా సంగ్రహించారు. ఈ సందర్భంగా వీరభద్రస్వామిని గ్రామం నుంచి ఆలయానికి ఊరేగింపుగా వందలాది మంది భక్తులు తరలి వెళ్లారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మల్లయ్యకొండ ఆలయం ముందు గోడ నిర్మాణం

తంబళ్లపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గం కేంద్రా నికి సమీపంలోని మల్లయ్య కొండలో స్వామి వారి ఆలయం ముందు ప్రమాదకరమైన చోట గోడ నిర్మానం వేగం పుంజు కుంది. మల్లయ్య కొండలోని శివాలయం ముందు అనుకున్నంత స్థలం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహాశివరాత్రి పర్వదినాన స్వామి వారి ఊరేగింపు జనాలతో జరపడం కష్ట సాధ్యంగా తయారైంది. ఆలయం ముందు ఏమాత్రం కాలు జారినా సుమారు 2 వేల అడుగుల లోయలో పడిపోవాల్సిందే. ఈ దుస్థితిపై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి స్పందించి ఎంత ఖర్చైనా ఆలయం ముందు విశాలమైన ప్రదేశం ఉండాలని గోడ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. సుమారు 50 అడుగుల లోతు నుంచి ప్రమాదకరమైన చోట శ్వాత మైన రాతి కట్టడం నిర్మాణ పనులు వేగ వంతం అయ్యేలా చర్యలు చేపట్టారు. ఈ నిర్మాణాలను చూస్తే ఎలాంటి శ్రీకృష్ణ దేవరాయల నిర్మాణాలను గుర్తుకు తెస్తున్నాయి. కొండపై జరుగుతున్న నిర్మాణాలపై స్థానిక ప్రజలు, భక్తులు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి చేస్తున్న కృషి చిరస్మరణీయమని కొనియాడారు.

## జాబ్‌మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే

మైదుకూరు అక్టోబర్ 18, ప్రభాతవార్త




జిల్లా ఎంప్లాయిమెంట్ డిపార్ట్మెంట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో మైదుకూరులోని వనిపెంటర్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మైదుకూరు నియోజకవర్గం వైఎస్‌ఆర్సిపి ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురాంరెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి జాబ్ మేళాను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన మైదుకూరు మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీమన్నారాయణ రెడ్డి, సర్పంచులు, వైఎస్‌ఆర్సిపి నాయకులు, గవర్నమెంట్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి, రాధారామ్, సుబ్బరాయుడు, సుభాన్ సాహెబ్, వెంకట్రామిరెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## అనుమానస్పద స్థితిలో వివాహిత మృతి

బి.కొత్తకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :



బి.కొత్తకోట మండలం దిన్నిమీదపల్లి సమీపంలోని ఓ బావిలో అనుమానస్పద స్థితిలో మృతిచెందినట్లు ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు.. రాయచోటి జిల్లా రామసముద్రంకు చెందిన నరసింహులుకు కర్ణాటక రాష్ట్ర గౌనిపల్లికి చెందిన భూమిక(20)కు ఏడాదిన్నర క్రితం వివాహం జరిగింది. దంపతులైన భూమిక, నరసింహులు ఆదివారం రామసముద్రం నుండి బి.కొత్త కోట మండలంలోని సుంకరవారిపల్లిలో ఉన్న నరసింహులు చిన్నమ్మ అయిన నాగలక్ష్మి ఇంటికి వచ్చారు. సోమవారం నాగలక్ష్మి కుటుంబసభ్యులతో పాటు భూమిక, నరసింహులు కూడా వేరుశనగ పొలానికి వేరుశనగకాయలు పెరకడా నికి వెళ్లారు. మధ్యాహ్నం సమయంలో భూమిక భర్త నరసింహులు, నాగలక్ష్మి కుమార్తె ప్రమీల, ఆమె భర్త నందీష్‌లు దిన్నిమీదపల్లి సమీపంలోని బావిలో ఈత కొట్టడానికి వెళ్లారు. నరసింహులు, నందీష్‌లు బావిలో ఈత కొడుతుండగా ప్రమీల, భూమికలు కూడా బావిలోకి దిగి ఈత కొట్టడానికి ప్రయత్నం చేశారు. భూమికకు ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయినట్లు తెలిసింది. ఆమె కోసం వారు ముగ్గురూ గాలించినా ప్రయోజనం లేకుండాపోయింది. భూమిక బావిలో మునిగిపోయిన విషయాన్ని గ్రామస్తులకు తెలపడంతో అందరూ కలసి బావిలో గాలించి భూమికను బయటికి తీశారు. అయితే ఆమె అప్పటికే మృతిచెందినట్లు తెలిసింది.

మృతురాలి తల్లి అక్కులమ్మ ఫిర్యాదు మేరకు అనుమానస్పద స్థితిలో భూమిక మృతిచెందినట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ రామ్మోహన్ తెలిపారు. మంగళవారం మదనపల్లి ప్రభుత్వాసుపత్రిలో భూమిక మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన తర్వాత బంధువులకు అప్పగించడం జరిగిందని పోలీసులు తెలిపారు.

## నవంబరు 12న జాతీయ లోక్ అదాలత్

కడప లీగల్, అక్టోబరు 18, ప్రభాతవార్త:

నవంబరు 12వ తేదీ జరగనున్న జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ముందస్తు లోక్ అదాలత్ సిట్టింగ్స్‌లను రోజూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థనందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ముందస్తు లోక్ అదాలత్ సిట్టింగ్‌లలో మోటా రు వెహికల్ యాక్సిడెంట్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులు, అగ్రికల్చర్ కేసులు, లేబర్ డిస్ప్యూట్ కేసులు రాజీ కాబడిన క్రిమినల్ కేసులు పరిష్కరబడును కక్షిదారులు ఎవరైనా వారి కేసులను రాజీ చేసుకోదలచిన వారు ఏ కోర్టులో అయితే వారి కేసు ఉందో ఆ కోర్టులో వారి కేసును లోక్ అదాలత్‌కు రెఫర్ చేయించుకొని ముందస్తు లోక్ అదాలత్ సిట్టింగులకు హాజరై వారి కేసులను నవంబరు 12వ తేదీ జరిగే జాతీయ లోక్‌అదాలత్‌లో రాజీ చేసుకోగలరు. మరింత సమాచారం కోసం 08562-258622 నంబరును సంప్రదించాలని న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.సోలమన్ రాజు, జిల్లా న్యాయసేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.కవిత తెలిపారు.

## చెత్త పన్ను రద్దు చేయాలని ఆందోళన

కడప ఏడురోడ్లు, అక్టోబరు 18, ప్రభాతవార్త:




నగరంలో మహిళలకు భారంగా మారిన చెత్త పన్ను రద్దు చేస్తూ కౌన్సిల్ తీర్మానం చేయాలని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఐఎన్.సుబ్బమ్మ, నగర కార్య దర్శి జమీల డిమాండ్ చేశారు. మంగళవారం కడప కార్పొరేషన్ కార్యాలయం ఎదుట ఐద్వా ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. చెత్త పన్ను వసూళ్లు ఆపాలని వారు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలో చెత్త పన్ను సమస్య చాలా తీవ్రంగా ఉందని, డివవిజన్ల పరిధిలో ప్రజానీకాన్ని అధికార యంత్రాంగం బెదిరింపులకు పాల్పడడం సరికాదన్నారు. ఇప్పటికైనా చెత్త పన్ను రద్దు చేయకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐద్వా నగర అధ్యక్షురాలు వసంతకుమారి, షకీలా, జకీరా, శివమ్మ, రమీజ, ఆయేషా, ఖాజాబీ, రమణమ్మ, రహ్మతున్, రమ, రసుల్లా, లతిఫా, షకీరా పాల్గొన్నారు.

## పాఠశాలలను మనదిగా భావించాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలలను మన పాంశాలలు అనుకోవాలని అప్పుడే పాఠశాలలో పరిశుభ్రత ప్రథమ ప్రాధాన్యం ఇవ్వగలుగు తామని పాఠశాలలో ప్రథమ అధికారి ఉపాధ్యాయుడే అని పాఠశాల ప్రాంతీయ సంచాలకులు ఎం.వి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కడప నగరంలోని సీఎస్‌ఐ పాఠశాలలో డీసీఈబీ హాలు నందు 4 రోజుల టీచింగ్ అట్ ది రైట్ లెవెల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో ఆనం దకరమైన ఆహ్లాదకరమైన, పచ్చని పరిసరాలతో అభ్యసనం జరిగినప్పుడే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి అభ్యసనం జరుగుతుందన్నారు. జగనన్న విద్యా కానుక కిట్లు, పాఠ్యపుస్తకాలు, జగనన్న గోరుముద్దలో గుడ్లు, చిక్కీలు సకాలంలో అందే విధంగా చూడాలని ఆదేశించారు. కడప ఉప విద్యాశాఖాధికారి రాజ గోపాల్‌రెడ్డి, కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ శిక్షణ ఆవశ్యకతను వివరించారు. శిక్షణ కార్యక్రమాన్ని స్టేట్ రీసోర్స్ పర్సన్ వెంకట సుబ్బయ్య పర్యవేక్షించారు. కార్యక్రమంలో రీసోర్స్ పర్సన్లు బాలానాయుడు, సహబ్‌జాన్, కాంతవల్లి, హాజీరానా భాను, నాగమణికుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను బలోపేతం చేయాలి

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:



జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలోని వర్కర్ల పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆర్‌ఎస్‌వైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.శంకర్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలోని హాస్టళ్లలో వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల అక్కడ ఉంటున్న విద్యార్థినీ విద్యార్థుల పరిరక్షణలో లోపం ఏర్పడున్నది. అలాగే వంట పని, కూరగాయలు తరగడం, కానీ హాస్టళ్లను శుభ్రం చేయడం సరిగా చేయడం లేదు. దీనికి కారణం సరిపడా వర్కర్లు లేకపోవడం వల్లే అన్నారు. ఇప్పటికైనా వర్కర్ల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా బీసీ హాస్టళ్లలో 30(కడప డివిజన్ 11, జమ్మలమడుగు 9, పులివెందుల 10) వర్కర్ల పోస్టులు, ఎస్టీ హాస్టళ్లలో 35 వర్కర్ల పోస్టులు ఎస్టీ హాస్టళ్లలో 10 వర్కర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. సమావేశంలో నగర నాయకులు శివ పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటును నమోదు చేసుకోండి

కురబలకోట, అక్టోబర్ 18 ప్రభాతవార్త :

పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్నాయని అర్హులైన పట్టభద్రులందరికి ఓటుహక్కుకోసం నమోదు చేసుకునేలా టిడిపికి చెందిన నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రాజంపేట పార్లమెంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్ర యాదవ్ అన్నారు. టిడిపి అభ్యర్థిగా ఈ ఎన్నికల్లో కంచెర్ల శ్రీకాంత్ పోటీ చేయనున్నారని తెలిపారు. అధికశాతం పట్టభద్రులు ఓటుహక్కుగా నమోదు చేసుకునేలా ప్రతి ఒక్కరూ చొరవ చూపాలన్నారు. వెబ్‌సైట్‌లో కూడా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. వచ్చేనెల 7వరకు ఓటుహక్కుకోసం నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

## పూలతోటలు పరిశీలన



పెండ్లిమర్రి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లె గ్రామంలోని లక్ష్మిరెడ్డి రైతు ప్రకృతి వ్యవసాయం చేసిన చామంతి పొలంను పరిశీ లించిన అడిషనల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వసంతకుమారి, కడప జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నేతృత్వంలోని సీఆర్‌పీ బృందం ప్రకృతి వ్యవసాయంపై అనుభవం ఉన్న రైతులు పంట పొలాలను పరిశీ లిస్తున్న వారికి సూచనలు, సలహాలు వసంతకుమారి ఇచ్చారు. ఘనజీవామృతం డెమో తయారు చేయడం జరిగింది. కార్యక్రమంలో సీఆర్‌పీలు మధుసూదన్‌రెడ్డి, రఘునాథరెడ్డి, మల్లికార్జున, విజయలక్ష్మి, పుల్లయ్య హాజరయ్యారు.

## అర్హులు రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



పెండ్లిమర్రి, అక్టోబరు 18, ప్రభాతవార్త:

హౌసింగ్ సంబంధంగా పెండ్లిమర్రి మండలంలోని నందిమండలం 1, 2 కొండూరు సచివాలయం పరిధిలో మిగిలి ఉన్న సెల్ఫ్ గ్రూపు సభ్యులకు రూ.35 వేలు రుణాలు మంజూరు చేయుటకు మంగళవారం చర్చించారు. ఇందులో ఏపీఎం వెలుగు మరియు ఎస్.అల్తాఫ్ హుసేన్, ఎంపీడీవో పాల్గొన్నారు. లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ముస్లిం మైనార్టీల భూములు అన్యాక్రాంతం
### మత గురువు మహమ్మద్ అలీ బాగ్దాది




కడప ఏడురోడ్లు, అక్టోబరు 18, ప్రభాతవార్త:

కడప నగర పరిధిలోని దండు హరిజనవాడ సమీపంలో ఉన్న షాహీ ఈద్గా వద్ద ఉన్న చారిత్రాత్మక ముస్లిం మైనార్టీల స్మశాన వాటిక ఉంది. రెండు దశాబ్దాలకు ముందు స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలొడ్డిన ముస్లిం యోధులను ఈ వాటికలో ఖననం చేసేవారు. ఈ వాటికకు సమీపంలోనే మసీదు నిర్మాణం కోసం పునాదులు వేసి ఉన్నారు. ఇది పక్కాగా ముస్లిం మైనార్టీలకు సంబం ధించిన స్థలం. ఈ వాటికకు ఆనుకొని నగరానికి చెందిన యూనుష్, యూసుఫ్ అనే వ్యక్తులకు 2.5 ఎకరాల స్థలం ఉంది. దళితులకుస్మశాన వాటిక కోసం 40 సెంట్లు స్థలాన్ని కడప తహసీల్దారు కేటాయించడంతో ముస్లిం మత గురువులు స్థలం యజమానులు అభ్యంతరం తెలుపుతున్నారు. ముస్లిం మైనార్టీలు తాము దళితులకు వ్యతిరేకం కాదని, చుట్టూ 60 ఎకరాల డికేటి ప్రభుత్వ స్థలం ఉంది. అందులో దళిత సోదరుల స్మశాన వాటికకు కేటాయించాలని కోరుతున్నారు. ఈ విషయమై మతగురువు మహ్మద్ అలీబాగ్దాది మాట్లాడుతూ చరిత్రాత్మక, స్వాతంత్ర్య సమరయోధుల సమాధులున్న ముస్లిం మైనార్టీలకు సంబంధించిన స్థలంలో దళిత సోదరులకు స్మశానం కోసం 40 సెంట్లు స్థలం ఇవ్వాలనుకోవడం దళితులు, ముస్లింల మధ్య లేని వ్యతిరేకతను పాలకులు సృష్టించినట్లవుతోం దన్నారు. సఖ్యతగా ఉన్న వారి మధ్య విద్వేషాలు ఏర్పడే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈవిషయమై స్థానిక తహసీల్దారును కలిసి తెలుపగా అది రుద్రభూమి. ఎవరినైనా ఖననం చేసుకోవచ్చని బుకాయించినట్లు సమా చారం. ఈ స్థలం వివాదంగా మారక ముందే రాష్ట్ర డిప్యూటీ సీఎం, మైనార్టీ సంక్షేమ శాఖామాత్యులు కలగజేసుకొని ఎవరికి అన్యాయం జరగకుండా న్యాయం చేయాల్సిన బాధ్యత ఉందని నగర ముస్లిం మైనార్టీ ప్రజలు కోరుతున్నారు.

## రూ. 37లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 18, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజల పట్ల సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి అన్నారు. మంగళవారం ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని కమిషనర్ చాంబర్ నందు ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో 37 లక్షల యాభై మూడు వేల రూపాయలు, ముప్పై నాలుగు మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాచమల్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన ద్వారా ధరకాస్తు చేసుకున్న లబ్ధిదారులకు తన చేతుల మీదుగా చెక్కుల పంపిణీ చేయటం తనకెంతో సంతోషాన్ని కలిగించిందని, ఇది లబ్ధిదారులకు ఆర్థిక భరోసా కల్పించిందని అభిప్రాయ పడ్డారు. ప్రొద్దుటూరు ప్రజల పట్ల సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని, అందువలనే నియోజకవర్గంలో సంక్షేమ పథకాలకు అమలు భేషుగ్గా ఉందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, కౌన్సిలర్ల ఇర్ఫాన్, కమాల్ భాష, పిట్టా బాలాజీ, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ పర్యటన అర్ధరహితం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్ అక్టోబర్ 18, ప్రభాతవార్త



టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ కడప జిల్లా పర్యటన అర్థరహిత మని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విమర్శించారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల క్రితం ప్రొద్దుటూరులో టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ తన ఇంటి దగ్గరికి న్యాయం కోసం వచ్చిన డ్వాక్రా మహిళలను ఆకతాయి మూకలతో దాడి చేయించిన ఒక చెడు సంఘటన సభ్య సమాజం తలదించుకునేలా చేసిందని, అలాంటి వ్యక్తులను పరామర్శించడానికి నారా లోకేష్ రావడం సిగ్గుచేటన్నారు. ఎవరైనా బాధితుల కుటుంబాన్ని పరామర్శిం చడానికి రావాలి కానీ బాధించిన వారి కుటుంబాన్ని పరామర్శించ డానికి రావడం లోకేష్ అపరిపక్వ విధానాన్ని తెలియజేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని, గత టిడిపి ప్రభుత్వంలో తనపై అనేక కేసులు పెట్టి వేధించారన్నారు. స్త్రీలను అగౌరవపరిచిన వారికి మద్ద తుగా నారా లోకేష్ వారి ఇంటికి వెళ్లి మద్దతు తెలపడం రాజకీయ దిగదారుడు తనమన్నారు.

## జనసేన, బీజేపీ, వైసీపీ మూడూ ఒక్కటే
### - ఎస్ఎస్‌జేఐ సీహెచ్‌ఆర్ జాతీయ ఉపాధ్యక్షులు ఆల్ అమీన్ పీరా

కడప ఏడురోడ్లు, అక్టోబరు 18, ప్రభాతవార్త:



జనసేన, బీజేపీ, వైసీపీ మూడు పార్టీలు ఒక్కటే అని షా సోషల్ జస్టిస్ ఇంటర్నేషనల్ సివిల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ ఉపాధ్యక్షులు ఆల్ అమీన్ పీరా ఒక ప్రకటనలో తెలిపారు. జనసేన బీజేపీ పొత్తు ఉంటుందని వారు బహిరంగం చెబుతున్నారు. అయితే వైసీపీ అంతరంగంగా బీజేపీ భాగస్వామ్యమై పని చేస్తున్న విషయం ఎంత మందికి తెలుసు? వైసీపీ చాలా ప్రమాదకర పార్టీ, సీఏఏ ఎంపీ ఆర్‌ఎన్ఆర్సీ రైతు చట్టాలకు బీజేపీ వంత పాడి మద్దతు అడగకున్నా ముందుకు సాగి ఇచ్చింది. ప్రజల ఆదేశానికి వ్యతిరేకంగా పని చేస్తున్న పార్టీ ఏదంటే అది వైసీపీ. పైకి ఏమీ తెలియనట్లు అమాయకంగా కనపడుతున్నది. ఎవరంటే వైసీపీ. ముస్లింతో వ్యతిరేకంగా ఉన్న బీజేపీతో కలిసి పని చేస్తున్నదన్నారు. ముస్లింల మీద హింసలు, మసీదులు కూలతోయడం, ముస్లిం యువతుల మీద అత్యాచారాలు చేస్తున్న బీజేపీ ఎవరన్నా అంటగాగి ఉన్నారంటే అది వైసీపీ అన్నారు.

## ఏపీజీఈఏ లక్కిరెడ్డిపల్లె తాలూకా కమిటీ
### అధ్యక్షుడిగా ఎం.వి.ఎస్.తిమ్మారెడ్డి ఏకగ్రీవం

లక్కిరెడ్డిపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె తాలూకా ఏపీజీఈఏ కమిటీ అధ్యక్షుడిగా వీఎస్ తిమ్మారెడ్డిని మంగళవారం ఏకగ్రీవ ఎన్నుకున్నారు. ఏపీజీఈఏ లక్కిరెడ్డిపల్లె తాలూకా యూనిట్ కార్యవర్గం సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఎర్రపరెడ్డి, శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఏపీజీఈఏ లక్కిరెడ్డిపల్లె తాలూకా కమిటీ.. అధ్యక్షులుగా ఎం.వి.ఎస్.తిమ్మారెడ్డి(రెవెన్యూ), కార్యదర్శి దేవేంద్రరెడ్డి (వైద్య ఆరోగ్యశాఖ), కోశాధికారిగా రవి (రెవెన్యూశాఖ, రామాపురం), అసోసియేట్ అధ్యక్షులు డా.రియాజ్‌బేగ్(వైద్య ఆరోగ్యశాఖ), ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు (సోషల్ వెల్ఫేర్), మని, ఎం.సునీత (వైద్య ఆరోగ్య శాఖ), బి.పుష్పరాజ్, ఆర్. రెడ్డప్ప (ఫారెస్ట్), సుభాషిణి(ఐసీడీఎస్ శాఖ), సంయుక్త కార్యదర్శులుగా దర్బార్(సబ్ రిజిస్ట్రార్), కె.వెంకోజీ మొహమ్మద్ యూసఫ్ (పంచాయతీ కార్యదర్శి), అల్లా బకాష్ (రెవెన్యూ), నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గతంలో అనేక ఉద్యోగుల సంఘాలు పని చేసిన అనుభవం మనందరికీ ఉందని, అయితే ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకత్వం భిన్నంగా అందరికీ అందుబాటులో ఉండగలుగుతున్నారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు కె.ఆర్. సూర్య నారాయణ నాయకత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నంతరం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం మన అనుభవంలోనే తెలుసని కొనియాడారు. అనంతరం ఎన్నికైన నూతన ఏపీజీఈఏ నూతన కార్యవర్గాన్ని సన్మానించారు.

## వైఎస్ఆర్ చేయూత కార్యక్రమానికి తరలిరండి

తంబళ్లపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలో బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో వైఎస్ఆర్ చేయూత కార్యక్రమం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని మండల వైకాపా అధ్యక్షుడు రేపనచౌడేశ్వర పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తంబళ్లపల్లె, పెద్దమండెం, కురబలకోట మండలాలకు చెందిన వైఎస్ఆర్ చేయూత లబ్ధిదారులు పాల్గొంటారని పేర్కొన్నారు.

## స్మార్ట్‌ఫోన్ చదువులకు వేళాయరా..!!

**- ఎన్నో వైఫల్యాలు ఆచరణ సాధ్యమేనా**

**- డిజిటలైజేషన్‌తో ఉపాధ్యాయ నియామకాల కుదించే ప్రయత్నం**

**- డిజిటల్ చదువులతో కంటి సమస్యలు వచ్చే అవకాశం..**

**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 18, ప్రభాతవార్త:**

ఏపీలోని ప్రభుత్వ పాఠశాలల్లో 4వ తరగతి చదువుతున్న పిల్లల నుంచి 10వ తరగతి వరకు అందరూ స్మార్ట్ ఫోన్ తీసుకొని వెళ్లాలంటూ ప్రాథమిక విద్యాశాఖ ఉత్తర్వులు ఇచ్చింది. వాటిలో బైజూస్ కంటెంట్ అప్‌లోడ్ చేస్తారు. ఇకపై ఆ కంటెంట్ ఆధారంగా బోధన ఉంటుంది. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మాత్రం ప్రభుత్వమే ట్యాబ్‌లను అందిస్తుంది. ఉచితంగా అందించే ఆ ట్యాబ్‌లో బైజూస్ సిలబస్ ఆధారంగా పాఠాలుంటాయి. వాటిని టీచర్లు పిల్లలకు బోదిస్తారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచి పాఠ్యపుస్తకాల్లో రెగ్యులర్ పాఠాలతో పాటుగా బైజూస్ కంటెంట్ కూడా ముద్రించబడుతున్నట్లు సీఎం జగన్ ప్రకటించారు. కరోనా వైరస్ లాక్‌డౌన్ కాలంలోనే ఆన్‌లైన్ క్లాసుల మూలంగా విద్యార్థుల మొబైల్ ఫోన్లకు అలవాటుపడిన తీరు మీద తల్లిదండ్రుల్లో కొంత ఆందోళన కనిపించింది. ఆ సమయంలో ఫోన్ కొనుగోలు చేయలేక కొందరు తల్లిదండ్రులు ఇబ్బంది పడితే తమ పిల్లలు ఫోన్లు వదిలిపెట్టడం లేదని మరికొందరు హైరానా పడ్డారు. కానీ ఇప్పుడు పదేళ్ల లోపు పిల్లలు కూడా స్కూల్‌కు ఫోన్ తీసుకొని రావాలని ప్రభుత్వమే చెప్పడంతో దాని పరిణామాలు ఎలా ఉంటాయనే దానిపై భిన్నాభిప్రాయాలు వినిపిస్తున్నాయి. బైజూస్ ఒప్పందం కుదుర్చుకున్న సందర్భంగా అక్టోబరు 13న పాఠశాల విద్యాశాఖ సమీక్షలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. బైజూస్ ఈ కంటెంట్‌ను 4వ తరగతి నుంచి 10వ తరగతి వరకు అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. 8వ తరగతి విద్యార్థులకు టీచర్లకు కలిపి మొత్తం 5,18,740 ట్యాబ్‌లను ప్రభుత్వమే పంపిణీ చేయబోతున్నట్లు వెల్లడించారు. పిల్లలకు ఇచ్చే ట్యాబ్‌లు వస్తున్నాయని తొలుత టీచరన్లకు అందించే వారికి కంటెంట్‌పై అవగాహన కల్పించే ప్రయత్నం జరుగుతోందని అధికారులు తెలిపారు. ఏపీలో అర్బన్ ప్రాంతాల్లో 67.4 శాతం రూరల్‌లో 40.9 శాతం మంది మహిళలు మాత్రమే మొబైల్ ఫోన్లు వినియోగిస్తున్నారు. మహిళా సాధికారత గురించి సేకరించిన వివరాల్లో భాగంగా 15 నుంచి 49 ఏళ్ల వయసు కలిగిన వారి నుంచి సేకరించిన వివరాల ప్రకారం కేవలం 31 శాతం మందికి మాత్రమే ఇంటర్‌నెట్ అందుబాటులో ఉందని తేలింది. ఏపీలో ప్రభుత్వం మాత్రం ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ మొబైల్ ఫోన్ తీసుకోవాల్సిందేనని చెప్పడం పట్ల కొందరు తల్లిదండ్రులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బైజూస్ సంస్థలో ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం డిజిటల్ విద్యను ప్రోత్సహిస్తున్నట్లు ప్రభుత్వం చెబుతోంది. ఈ ఏడాది 8వ రతగతి విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో వచ్చే ఏడాది 9, ఆపై ఏడాది 10వ తరగతిలో కంటెంట్ అప్‌లోడ్ చేస్తారు. ట్యాబ్‌ల కొనుగోలు కోసం రూ.500 కోట్ల నిధులను ప్రభుత్వం వెచ్చిస్తోంది. సీబీఎస్ఈ సిలబస్‌లో బోధన ఈ ఏడాది నుంచి మొదలయ్యింది. 2025లో మొదటి బ్యాచ్ పదో తరగతి పరీక్షలకు హాజరు కావాల్సి ఉంటుంది. అప్పటికీ వరుసగా మూడేళ్ల పాటు డిజిటల్ విద్యాబోధన ద్వారా విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని ప్రభుత్వం అంటోంది. డిజిటలైజేషన్ పేరుతో ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులు కుదించే యత్నంలో ఉందనే అనుమానాలు టీచర్లందరిలో ఉన్నాయి. ఏటా డీఎస్సీ నిర్వహిస్తామని హామీ ఇచ్చినప్పటికీ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఒక్క సారి కూడా టీచర్ పోస్టులు భర్తీ చేయలేదు. పైగా రేషనలైజేషన్, స్కూళ్ల విలీనం పేరుతో అనేక పోస్టులు రద్దు చేశారు. ఇప్పుడు బైజూస్ ద్వారా బోధన పేరుతో మరింతగా టీచర్ పోస్టులు కుదించే ప్రమాదం కనిపిస్తోందంటూ ఉపాధ్యాయ నేత కేఎస్ఎస్ ప్రసాద్ అన్నారు. బైజూస్‌కు ఎందుకంటే ప్రాధాన్యత ఇస్తున్నారనే అంశంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని ఉపాధ్యాయ సంఘాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## టపాసుల విక్రయదారులు నియమ, నిబంధనలు పాటించాలి : ఆర్డీవో



**పులివెందుల రూరల్, అక్టోబరు 18, ప్రభాతవార్త :**

పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలో టపాసులు విక్రయించే దుకాణదారులు ప్రభుత్వ నియమ, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పులివెందుల ఆర్డీవో వెంకటేశులు సూచించారు. మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో టపాసులు విక్రయించే వ్యాపారులు, పోలీసు, ఫైర్, ఇతర శాఖల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భ:గా ఆయన మాట్లాడుతూ దుకాణాలు నిర్వహించే వారు ఖచ్చితంగా లైసెన్సులు పొంది ఉండాలని, అలా కాకుండా ఎవరైనా టపాసులు విక్రయిస్తే అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. టపాసులు విక్రయించేందుకు మూడు రోజులు మాత్రమే అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. మీకు ఏమైనా సమస్యలుంటే మా దృష్టికి తేవాలని కోరారు. అర్బన్ సీఐ రాజు మాట్లాడుతూ దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంతంలో మంటలు వ్యాపించే పదార్థాలు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంగడికి, అంగడికి మధ్య మూడు మీటర్ల దూరం ఉండాలని, పలు నిబంధనలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో తహసీల్దారు మాధవకృష్ణారెడ్డి, ఆర్ఐ సుజిత్, అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



**పెనగలూరు, అక్టోబరు 18 ప్రభాతవార్త**

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు 30 మందికి క్రీడా దుస్తులను మంగళవారం రాజంపేటకు చెందిన మలిశెట్టి వెంకటరమణ పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా ఉందని, క్రీడలపై మమకారంతో పేద విద్యార్థులకు పంపిణీ చేశామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, ఎల్లయ్య, నరసింహులుతో పాటు రాజేష్, శివ, వెంకట్, హరి, రవితేజ, పరుశురాం చేతులమీదుగా విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు.

## కాపు సంక్షేమ అభివృద్ధికి సంఘటితంగా పోరాడాలి

**జిల్లా అధ్యక్షుడు కెఎస్ నరసింహా**



**రాజంపేట అర్బన్, అక్టోబరు 18 ప్రభాతవార్త**

కాపులు తమ సమస్యల పరిష్కారానికి రాజకీయంగా, సామాజికంగా సమాజంలో అభివృద్ధి చెందడానికి ఏకతాటిపై నిలిచి పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాపు సంక్షేమ సేవా సంఘం అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు కెఎస్ నరసింహా పిలుపునిచ్చారు. మంగళవారం రాజంపేటలో సంఘ నాయకులు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు రెడ్డిరాణితో కలిసి ఆయన మాట్లాడుతూ ఎక్కడ సమస్య వచ్చినా పరిష్కారానికి ముందుంటానన్నారు. ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంలో గౌరవం ఉంటుందన్నారు. రాజకీయంగా కూడ బలపడినప్పుడే అన్ని పనులు జరుగుతాయన్నారు. సమస్యల పరిష్కారానికి ముక్తకంఠంతో సంఘం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సుభాషిణి, నియోజకవర్గ అధ్యక్షులు అబ్బిగారి గోపాల్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాజేష్, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## నారాలోకేష్‌ను సత్కరించిన సుగవాసి ప్రసాద్‌బాబు



**రాయచోటి.అక్టోబర్ 18 ప్రభాతవార్త**

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు మాజీ టీటీడీ పాలకమండలి సభ్యుడు సుగవాసి ప్రసాద్‌బాబు మంగళవారం కడప ఎయిర్‌పోర్ట్‌లో నారాలోకేష్‌బాబును కలిసి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈయన వెంట తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వేగవంతంగా నాడు-నేడు పనులు



**బద్వేలు రూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కొంగలవీడు పంచాయతీ ప్రభుత్వ పాఠశాల నందు నాడు-నేడు పనులు ప్రధానోపాధ్యాయురాలు ఆధ్వర్యంలో వేగవంతంగా నిర్వహించడం జరుగుతోంది. మంగళవారం నాడు-నేడు పనులలో భాగంగా పాఠశాల వద్ద చుట్టూ ప్రహరీ గోడ, విద్యార్థులకు మరుగుదొడ్లకు పిల్లర్లు నిర్మించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నదని, అందులో భాగంగా నాడు-నేడు ద్వారా పాఠశాలల రూపురేఖలను మార్చేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

## ఆక్సిజన్ సిలిండర్ ఇచ్చి ఆదుకున్న మాచనూరు సుబ్బరాయుడు



**మైదుకూరు అక్టోబర్ 18, ప్రభాతవార్త**

ఆక్సిజన్ సిలిండర్ పంపిణీ చేసిన ఆపదలో ఉండే వారిని ఆదుకున్న మైదుకూరు నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్, మాచనూరు సుబ్బరాయుడు మైదుకూరు వినాయకనగర్‌కు చెందిన డి.అమ్ములు అనే మహిళకు ఆరోగ్యం బాగా లేదు అనే విషయాని వారి కుంటుంబ సభ్యులు మనోజ్ రాహుల్ మరియు ఉపాద్యాయులు శ్రీనివాసులు, నాగరాజు, సుబ్బరాజు, నారాయణ ప్రసాద్, భాజపా మైదుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మాచనూరు సుబ్బరాయుడుకు తెలియజేయడంతో మానవ ధ్రుపథంతో వెంటనే స్పందించి వారికి ఆక్సిజన్ సిలిండరు పంపిణి చేయడం జరిగింది.

## మార్కెట్ యార్డు డైరెక్టర్‌ను సత్కరిస్తున్న డాక్టర్ కోట సుమన్



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త :**

వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా నియమితులైన పబ్బతి చంద్రశేఖర్‌ను మంగళవారం వారి కార్యాలయంలో సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కోట సుమన్ ముందస్తుగా ప్రమాణ స్వీకారోత్సవం శుభాకాంక్షలు తెలియజేసి శాలువా పూలమాలలతో శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం వారికి స్వీట్ తినిపించారు సంజీవని మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ కోటా సుమన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా పబ్బతి చంద్రశేఖర్ రైతుల సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తూ ఇటువంటి పదవులు మరెన్నో పొందాలని వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో పత్తి రాజాగారి కృష్ణ మూర్తి, పబ్బతి సత్యనారాయణ హజరత్, మెంటా సురేష్ కొప్పరపు ప్రసాద్ చిందుకూరి సుధాకర్ సంజీవని హాస్పిటల్ సిబ్బంది సుబ్బరాయుడు తో పాటు పలువురు పాల్గొన్నారు

## అభయాంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

**బద్వేలు రూరల్, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని బయనపల్లె గ్రామం నందు వెలసివున్న శ్రీ అభయాంజనేయ స్వామివారికి ఆశ్వీజ మాసంలో విశేష పూజలను వేకువజాము నుండే స్వామివారికి పంచామృతాభిషేకం, సింధూర అభిషేకంతో పాటు పలు రకాల విశేష పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలలో నాగిరెడ్డి చెన్నారెడ్డి, ధర్మపత్ని కృష్ణవేణి కుటుంబ సభ్యులతో పాటు పలువురు భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి కమలకూరు వాసులు వేముల సుబ్బరాయుడు, వారి ధర్మపత్ని మస్తానమ్మ, కుమారులు వెంకట సుబ్బయ్య, వెంకట సురేంద్ర 10 వేల రూపాయలు విరాళంగా అందించినట్లు అర్చకులు పవన్ కుమార్ తెలియజేశారు. అనంతరం భక్తులు తమ మొక్కులను తీర్చుకోవడం జరిగింది. భక్తులకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## జాబ్‌మేళాలో 15 మంది అభ్యర్థులు ఎంపిక

**బద్వేలు, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

మాండెలెజ్, క్యాడ్బరీ సంస్థల (డైరీ మిల్క్, బోర్న్‌విటా, ఓరియో) ఆధ్వర్యంలో శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో నిర్వహించిన జాబ్‌మేళాలో 15 మంది అభ్యర్థులు ఎంపిక కావడం జరిగింది. మాండెలెజ్ హెచ్ ఆర్ భాస్కర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాలో 60 మంది విద్యార్థినులు పాల్గొనగా, ఇందులో భాగంగా నిర్వహించిన సైకలాజికల్ పరీక్ష, రీజనింగ్ పరీక్ష, మౌఖిక పరీక్షల ద్వారా 15 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఆర్ లు మాట్లాడుతూ ఎంపికైన అభ్యర్థులకు మొదట శిక్షణ, అనంతరం ఉద్యోగంలో ప్రవేశిస్తారని, సంవత్సరానికి 2 లక్షల రూపాయలు వేతనం ఉంటుందని తెలియజేశారు. ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లు అందజేశారు. ఎంపికైన అభ్యర్థులను కళాశాల పరిపాలనాధికారి సాయి కృష్ణ అభినందించారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ సుందర రాజన్, హెచ్‌ఆర్ సొల్యూషన్స్ హెచ్‌ఆర్ రాజ్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ, అధ్యాపక బృంధం తదితరులు పాల్గొన్నారు.

## నేడు నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

**బద్వేలు, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

అమరరాజా స్టీల్ ప్లాంట్ సెంటర్, చిత్తూరు జిల్లా వారి ఆధ్వర్యంలో నేడు బుధవారం శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శిక్షణ కొరకు ఎంపిక శిబిరం నిర్వహించడం జరుగుతుందని కళాశాల పరిపాలనాధికారి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ రాచపూడి సాయి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి, ఇంటర్ ఉత్తీర్ణులైన, ఉత్తీర్ణులు కాకపోయిన విద్యార్థులు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చని, విద్యార్థికి కనీసం 16 నుండి 25 సంవత్సరాలు వయసు కలిగి ఉండాలని, ఎంపికైన వారికి అమర రాజా స్టీల్ డెవలప్‌మెంట్ సెంటర్ వారు 3 నెలల పాటు ఉచిత భోజన వసతి, హాస్టల్ వసతి కల్పించి శిక్షణతో పాటు కొంత స్టైఫండ్ అందజేస్తారని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని బద్వేలు నియోజకవర్గ పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని అమరరాజా సంస్థ వారు, ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలియజేశారు.

## చేపల వ్యాపారులకు స్థలం కేటాయించాలి



**బద్వేలు, అక్టోబరు 18 ప్రభాతవార్త :**

చేపల వ్యాపారం చేసుకునేందుకు స్థలం కేటాయించాలని కడప జిల్లా బి.మఠం పిడివో మద్దిలేటి, బ్రాహ్మణపల్లె గ్రామ మత్స్య సహాయకులు కొండయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఫిషింగ్ ఆంధ్ర, డొమెస్టిక్ మార్కెట్ పిఎం ఎంఎస్ స్కీం క్రింద చేపల వ్యాపారం చేసుకొనుటకు స్థలం ఏర్పాటు చేయాలని విన్నవించారు. ముఖ్యంగా చేపలు విక్రయించుటకు స్థలం గురించి చర్చించడం, మత్స్య సహకార సంఘాలకు స్థలాన్ని కేటాయించవలసినదిగా అధికారులను మత్స్యకారులు కోరారు. ఈ సమావేశంలో మత్స్యకార సంఘం అధ్యక్షులు వెంకటరమణ, ఉపాధ్యక్షులు నాగేంద్రరావు, కార్యదర్శి వెంకటయ్య, డైరెక్టర్లు మరియు గౌరవ సలహాదారులు వజ్రాల వెంకటస్వామి, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ తేక్వాండో పోటీల్లో శ్లోకా విద్యార్థుల ప్రతిభ



**వేంపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త :**

బెంగళూరులో ఈనెల 16, 17తేదీల్లో జరిగిన అఖిల భారత స్పోర్ట్స్ అండ్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన వెస్టాల్స్ కప్‌లో వేంపల్లెలోని శ్లోక స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనపరిచినట్లు కరస్పాండెంట్ బండి నవనీశ్వర్‌రెడ్డి తెలిపారు. ఆయా విభాగాలలో బంగారు పతకాలు హన్సికరెడ్డి, దితికారెడ్డి, రంగరాజు, యాన్, చమన్‌కుమార్, నరసింహ, సాయిదీపక్, ఉమామహేష్, తరుణ్‌తేజేశ్వర్‌లు బంగారు పతకాలు సాధించినట్లు ఆయన తెలిపారు. అలాగే జశ్వన్‌కుమార్, ఫసల్, తేజోమయి, ప్రీతి, జైదీప్, వినయ్, నితీష్‌కుమార్, మల్లేశ్వరి, తరుణ్ తేపశ్వర్, జాసన్‌ప్రిన్స్‌లు వెండి పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థుల ప్రతిభ పట్ల ప్రిన్సిపల్ రమేష్, మాస్టర్స్ గంగాధర్, దినేష్‌లు హర్షం వ్యక్తం చేశారు.

## టపాసుల దుకాణాల స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**చిట్వేలి, అక్టోబరు 18 ప్రభాతవార్త**

టపాసులు అమ్మకంలో యజమానులు జాగ్రత్తలు పాటించాలని చిట్వేలి మండల రెవెన్యూ అధికారి మురళీకృష్ణ పేర్కొన్నారు. మంగళశారం టపాసుల అమ్మకం కోసం దరఖాస్తు చేసుకున్న స్థలాన్ని స్థానిక ఎస్ఐ సుభాష్ చంద్రబోస్‌తో కలిసి పరిశీలించారు. 7 మంది దరఖాస్తు చేసుకోగా ఒకరు తప్పుకున్నట్లు మిగిలిన 6 మంది చిట్వేలి - గరుగుపల్లెకి వెళ్లే రహదారిలో ఈనెల 22, 23, 24 తేదిల్లో అమ్మేందుకు అనుమతి ఇచ్చామని వారు అన్నారు. షాపు యజమానులు పూర్తిస్థాయిలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

## దుకాణాలపై సోదాలు నిర్వహించిన తూనికల కొలతల అధికారి

**చిట్వేలి, అక్టోబరు 18 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా తూనికల కొలతల నియంత్రణ అధికారి నాగరాజు మంగళవారం చిట్వేలిలో దుకాణాలపై సోదాలు చేశారు. ధరల విషయంలోనూ ప్రామాణికత విషయంలోనూ 7 షాపుల నుంచి 35 వేల రూపాయలు జరిమానా విధించి వారిపై పంచనామా నమోదు చేసినట్లు అధికారి తెలిపారు. అయితే వాస్తవానికి నమామాత్రపు సోదాలే జరిగాయని, అధికారి వస్తున్నారన్న సమాచారం షాపు యజమానులకు ముందుగానే తెలియడంతో మధ్యాహ్నం కిరాణా, బట్టల షాపులు పూర్తిగా మూతపడ్డాయి. వచ్చిన అధికారి స్థానిక వ్యాపార వర్గాల అధ్యక్షులతో ఓ దేవాలయంలో సమావేశమై వ్యాపార వర్గాలు వారు చెప్పిన నామమాత్రంగా చర్యలు చేపట్టంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది.

## ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి



**రామాపురం.అక్టోబర్ 18 ప్రభాతవార్త**

క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన ఇచ్చేటప్పుడు ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని నీలకంఠ్రావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాతమ్మ, మండల స్పోర్ట్స్ కో ఆర్డినేటర్ నరేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో మంగళవారం మండల స్థాయిలో అండర్ 14, అండర్ 17 బాలుర బాలికల ఎంపికలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాలీబాల్ కబడ్డీ, యోగా క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన ఇచ్చిన విద్యార్థలకు మండల స్థాయి ఎంపిక చేశా రు. ఈ పోటీలకు కస్తూర్బా సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల నీలకంఠ్రావు పేట తెలుగు, ఉర్దూ మీడియం హై స్కూల్ విద్యార్థులు శ్రీమన్నారాయణ పాఠ శాల విద్యార్థులు ఆటలో పాల్గొన్నారు. ఈ పోటీలను ఆయా పాఠశాలల పీఈటీ లు చేపట్టారు. మండల స్థాయి పోటీలు నేడు నిర్వహిస్తామని కార్యనిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ పాఠశాల ప్రధానోపాద్యాయుడు మహమ్మద్ హిలాల్, ఆంజనేయులు, వాణిలు

## ఎంఐజి లేవుట్ పనులు వేగవంతం చేయాలి



**రాయచోటి.అక్టోబర్ 18 ప్రభాతవార్త**

రాయచోటి పట్టణ సమీపం దిగువ అబ్బవరం నందు నిర్మిస్తున్న ఎంఐజి లేఅవుట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబందిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ దిగువ అబ్బవరం నందు నిర్మిస్తున్న ఎంఐజి లేవుట్ నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్య తరగతి ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎంఐజి లేవుట్‌ను నిర్మిస్తున్నదన్నారు. ఎంఐజి లేవుట్ నిర్మాణ పనులు నిర్లక్ష్యం చేయకుండా త్వరతగతిన పూర్తి అయ్యేటట్లు చూడాలని అధికారులకు సూచించారు. సర్వే నంబర్ 554 లో సుమారు 31.07 ఎకరాలలో నిలుస్తున్న ఈ ఎంఐజి లేవుట్ పూర్తయితే ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ లేవుట్ నందు 297 ప్లాట్‌లు గుర్తించడం జరిగిందన్నారు. లేవుట్ కు సంబందించి అండర్ గ్రౌండ్ డ్రేనేజి, పైప్‌లైన్, రోడ్ల నిర్మాణం వంటి పనులు వేగవంతం చేయాలన్నారు. ఎంఐజి లేవుట్ లకు అప్రోచ్ రోడ్లు త్వరగా పూర్తి చేయాలని అలాగే వాటర్ సప్లై పనులు, రింగ్ రోడ్డు నుంచి దిగువ అబ్బవరం లేవుట్‌కు వెళ్లేందుకు రోడ్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ సప్లై పనులకు క్వాలిటీ పైప్‌లైన్‌లు వాడాలన్నారు. పనులు నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అడా వి సి సూర్య సాయి ప్రవీణ్ చంద్, చైర్మన్ శ్రీలక్ష్మీ, ఆర్‌డివో రంగస్వామి, మున్సిపల్ కమీషనర్ రాంబాబు, పబ్లిక్ హెల్త్ డి ఈ సతీష్, మున్సిపల్ ఏఈ వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్‌కు స్వాగతం పలికిన రమేష్‌కుమార్ రెడ్డి



**రాయచోటి టౌన్.అక్టోబర్ 18 ప్రభాతవార్త**

రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే ఆర్ రమేష్‌కుమార్ రెడ్డి మంగళవారం నారా లోకేష్‌బాబుకు స్వాగతం పలికారు. ప్రొద్దుటూరు ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్ రెడ్డి కడప సెంట్రల్ జైల్లో ఉండడంతో పరామర్శించడానికి వచ్చిన నారా లోకేష్‌బాబును రమేష్‌కుమార్ రెడ్డి కలిశారు. ప్రవీణ్‌కుమార్‌రెడ్డిని పరామర్శించిన అనంతరం తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లాలో స్థితిగతులను లోకేష్‌బాబు రమేష్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతం చేయాలని కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ అన్ని వేళలా అండగా ఉంటుందని నాయకులు భరోసా ఇవ్వాలని లోకేష్ సూచించారు.

## కేసులకు భయపడవద్దు ఐక్యంగా పోరాడుదాం

**పార్టీ అండగా ఉంటుంది : టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్**



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 18 ప్రభాతవార్త**

వైసిపి పెట్టే అక్రమ కేసులకు భయపడవద్దని, అందరం ఐకమత్యంగా పోరాడదామని, అందుకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ టిడిపి ఇన్చార్జ్ ప్రవీణ్ కుటుంబ సభ్యులకు, ఇతర నాయకులకు కార్యకర్తలకు భరోసానిచ్చారు. మంగళవారం ప్రొద్దుటూరులోని టిడిపి ఇన్చార్జి ప్రవీణ్ ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుటుంబ సభ్యులు జరిగిన విషయాన్ని నారా లోకేష్ కు విన్నవించారు. ప్రవీణ్ ఏ తప్పు చేయకున్నా తమ ఇంటి వద్దకే వైసీపీ నేతలు వచ్చి దాడులు చేసి తమ కుటుంబ సభ్యులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు పెట్టారని వివరించారు. గాయానికి గురైన టిడిపి నాయకులు మేరువ మూర్తిని, అతని కుటుంబ సభ్యులను నారా లోకేష్ పరామర్శించి ధైర్యంగా ఉండాలని సూచించారు. పట్టణ మహిళా అధ్యక్షురాలు లక్ష్మీనారాయణమ్మ కుటుంబ సభ్యులను జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా టిడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి, మాజీ శాసనసభ్యుడు వీరశివారెడ్డి, మైదుకూరు టిడిపి ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు తదితర నియోజకవర్గాల నుంచి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సంబేపల్లె మండలంలో అట్టహాసంగా క్రీడా పోటీలు



**సంబేపల్లె.అక్టోబర్ 18 ప్రభాతవార్త**

సంబేపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు మంగళవారం ఉదయం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలల నుంచి ఈ క్రీడా పోటీలకు విద్యార్థులు, వ్యాయామ ఉపాద్యాయులు అధికా సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధానోపాద్యాయులు మడితాటి నరసింహారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల బాల బాలికలకు రెండు రోజుల పాటు ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలను అండర్ 14, అండర్ 17 బాల బాలికలకు ఖోఖో, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, కబడ్డి, వాలీబాల్, టెన్నికాయిట్, అథ్లెటిక్స్ నందు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను త్వరలో నిర్వహించే నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీలకు పంపుతామని మండల విద్యాశాఖ అధికారిని శ్యామల తెలిపారు. ఈ క్రీడా పోటీలను చూసేందుకు ప్రజలు, క్రీడాభిమానులు అధికా సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాద్యాయులు అమర్‌నాధరెడ్డి, మనోహర్ రెడ్డి, శేఖర్, సురేంద్రరాజు, సోమశేఖర్‌రెడ్డి, షామీర్, హేమలత, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలు గుర్తెరగాలి




**వేంపల్లె, అక్టోబరు 18, ప్రభాతవార్త :**

ప్లాస్టిక్ వలన కలిగే అనర్థాలను ప్రతి ఒక్కరు గుర్తెరగాలని ప్రిన్సిపల్ డాక్టర్ యోగాంజనేయులు అన్నారు. కేంద్ర ప్రభుత్వ యువజన, క్రీడా మంత్రిత్వ శాఖ ప్రతిపాదించిన స్వచ్ఛభారత్ 2.0 ప్రక్రియలో భాగంగా వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ర్యాలీ చేశారు. ప్లాస్టిక్ ఉపయోగించడం వలన కలిగే నష్టాలు, మానవాళికి వచ్చే వ్యాధుల గురించి వివరించారు. ఆయా వీధులలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి నిల్వ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, మాల్యాద్రి, షఫి, ప్రసాద్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 20వ తారీఖున నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం

**రూ.2.15 కోట్లతో మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణం - కోటి రూపాయలతో చెన్నకేశవ స్వామి ఆలయ అభివృద్ధి**

**రూ.80 లక్షలతో అర్బన్ హెల్త్ సెంటర్ - ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా పలు ప్రారంభోత్సవాలు**

**బద్వేలు అర్బన్, అక్టోబరు 18 ప్రభాతవార్త :**



ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న నూతన మున్సిపల్ కార్యాలయ భవనం. శ్రీ ఆది చెన్నకేశవ స్వామి దేవాలయం.

మున్సిపాలిటీ పరిధిలో అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని శ్రీ ఆది చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సహకారంతో కోటి రూపాయలు నిధులతో ఆది చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని అన్ని రకాల మరమ్మత్తు పనులు చేపట్టి ఆలయాన్ని అత్యంత సుందరీకరణగా తీర్చిదిద్దారు. కోరిన కోర్కెలు తీర్చే శ్రీ ఆది చెన్నకేశవ ఆలయంలో సరైన వసతులు లేక, పూజారి కూడా అందుబాటులో లేకపోవడంతో భక్తులకు ఇబ్బందికరంగా ఉండేది. అయితే మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో దేవాదాయ శాఖ అధికారుల ఆదేశాల మేరకు నూతన ట్రస్ట్ బోర్డు కమిటీని ఏర్పాటు చేసిన కొద్ది రోజులకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కోటి రూపాయలు ప్రత్యేక నిధులతో ఆది చెన్నకేశవ స్వామి దేవాలయాన్ని పలువురు భక్తులను ఆకట్టుకునే విధంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టారు. అదే విధంగా బద్వేలు మున్సిపాలిటీ అయినప్పటి నుండి మున్సిపల్ కార్యాలయంలో సరైన వసతులు లేకపోవడంతో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి ఛైర్మెన్ అయిన అనంతరం ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సహకారంతో మున్సిపల్ నూతన కార్యాలయ భవనాన్ని ఏర్పాటు చేయాలని ఇక్కడ ఉన్న పరిస్థితులను వారి దృష్టికి తీసుకుపోయిన వెంటనే స్పందించి నూతన భవన సముదాయం నిర్మాణాన్ని అన్ని రకాల వసతులతో నాణ్యతగా మున్సిపల్ కార్యాలయం పనులను వేగవంతంగా చేపట్టి పూర్తి చేశారు. బద్వేలు మున్సిపాలిటీ ప్రజలకు మెరుగైన సేవలందించాలనే ఉద్దేశ్యంతో మున్సిపల్ ఛైర్మెన్ వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్‌తో పాటు పలువురు నాయకులు సిద్దవటం రోడ్ ఎన్జీవో కాలనీలో రూ.2.15 కోట్ల నిధులతో మున్సిపల్ కార్యాలయం నూతన భవనాన్ని ఎట్టకేలకు ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సహకారంతో ఏర్పాటు చేయడం పట్ల పట్టణ ప్రజలు పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో అస్త వ్యస్థంగా ఉన్న 36 వార్డులలో రూ.130 కోట్ల ప్రత్యేక నిధులతో సీసీ రోడ్లను కూడా ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

**మున్సిపాలిటీ అభివృద్ధే లక్ష్యం :**



బద్వేలు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నాం. ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయడం పట్ల రూ.130 కోట్లతో సీసీ రోడ్లు, రూ.2.15 కోట్లతో మున్సిపల్ కార్యాలయం నూతన భవన నిర్మాణం, కోటి రూపాయల నిధులతో ఆది చెన్నకేశవ స్వామి దేవాలయం అభివృద్ధి పనులు, రూ.80 లక్షలతో అర్బన్ హెల్త్ సెంటర్ పనులను ఈ నెల 20వ తారీఖున డిప్యూటీ సీఎం అంజాద్ బాష, ఎంపీ అవినాష్ రెడ్డి, వైసీపీ జిల్లా అధ్యక్షులు, మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ డి.సి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డా॥ సుధతో పాటు పలువురు నాయకుల చేతుల మీదుగా పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంతో పాటు వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం జరుగుతుంది. కావున బద్వేలు నియోజకవర్గ స్థాయిలోని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొని జయప్రదం చేయాలి.

**- వాకమళ్ళ రాజగోపాల్ రెడ్డి, మున్సిపల్ ఛైర్మెన్.**



నూతన మున్సిపల్ కార్యాలయ భవనం ప్రారంభోత్సవం : ఈ నెల 20వ తారీఖున ఎన్జీవో కాలనీలో 2 కోట్ల 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టిన నూతన మున్సిపల్ కార్యాలయ భవన సముదాయం ప్రారంభోత్సవానికి ముందస్తుగానే అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగింది. నూతన మున్సిపల్ కార్యాలయంలో అవసరమైన అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయడం జరిగింది. కావున ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలి.

**- కల్లూరు వెంకటకృష్ణా రెడ్డి, మున్సిపల్ కమీషనర్.**